



# విజయభాను

హైదరాబాద్, బుధవారం 06-09-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 355 పేజీలు : 8 వెల : 1 రూపాయి




## గంగమ్మ ఒడికి చేరిన మహాగణపతి

- ఘనంగా నిమజ్జనోత్సవం
- 15.60లక్షలు పలికిన బాలాపూర్ గణేశుడి లడ్డూ
- పాటదారు నాగం తిరుపతి రెడ్డి
- ప్రతీ ఏటా సరికొత్త రికార్డు

హైదరాబాద్: దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. కన్నుల పండువగా నిర్వహించిన శోభాయాత్ర ద్వారా భారీ వాహనంపై ఖైరతాబాద్ నుంచి ట్యాంక్‌బండ్‌కు చేరుకున్న మహాగణపతికి అర్చకులు తుది పూజలు నిర్వహించారు. అనంతరం భారీ క్రేన్ ద్వారా గణపతిని హుస్సేన్‌సాగర్ జలాల్లో నిమజ్జనం చేశారు.

అధికారుల విజ్ఞప్తి మేరకు గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఉదయమే మహాగణపతి శోభాయాత్ర ప్రారంభించారు. విగ్రహాన్ని మండపం నుంచి వేరుచేసి రవి క్రేన్స్‌కు చెందిన హైడ్రాలిక్ టెలీస్కోప్ మొబైల్ క్రేన్ ద్వారా భారీ వాహనంపైకి ఎక్కించారు. 60 అడుగుల పొడవు,

తరువాయి 2లో

### ప్రతీ ఏటా సరికొత్త రికార్డు



భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచే బాలాపూర్ గణేశుడి లడ్డూ ఈ ఏడాది రికార్డుస్థాయి ధర పలికింది. 21 మంది పాల్గొన్న ఈ వేలంలో జూబ్లీహిల్స్‌లోని అయ్యప్ప సొసైటీకి చెందిన నాగం తిరుపతిరెడ్డి రూ.15.60 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాటతో ప్రపంచ

తరువాయి 2లో

## ప్రజావాణి సమస్యలను గడువులోగా పరిష్కరించాలి

### కలెక్టర్ యోగితారాణా



హైదరాబాద్: ప్రజావాణిలో స్వీకరించే ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన కార్యాచరణను సీపీఓ, యూఎన్ఐసీ, ఎస్‌డీసీలు రూపొందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారాణా ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం ప్రజావాణి కార్యక్రమంలో

తరువాయి 2లో

## ప్రపంచంలో గాంధీ స్ఫూర్తితోనే పోరాటాలు

### స్పీకర్ మధుసూదనాచారి



హైదరాబాద్: ప్రపంచంలో అనేక పోరాటాలు గాంధీజీ స్ఫూర్తితోనే జరిగాయని, దేశం కోసం

తరువాయి 2లో

## ఉపాధ్యాయుల సేవలు దేశానికి ఎంతో అవసరం

### ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్ : భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం కేసీఆర్ ఉపాధ్యాయులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

దేశ విద్యావ్యవస్థలో మార్పులు తీసుకువచ్చేందుకు సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలను ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల జీవితంలో టీచర్ల పాత్ర ఎంతో కీలకమైందని, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో టీచర్లు ప్రధాన పాత్ర పోషిస్తారని సీఎం అన్నారు.

## అభివృద్ధికి ఆ రాష్ట్రాలే కీలకం...



న్యూఢిల్లీ : సుదీర్ఘ కాంగ్రెస్ పాలనతో పోలిస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మోదీ హయాంలోనే ఎక్కువ అభివృద్ధి జరుగుతున్నదని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని చెప్పారు. దేశ అభివృద్ధికి ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల్లో వృద్ధి అనివార్యమన్నారు. ఈశాన్య ప్రజాస్వామ్య కూటమి (ఎన్ఈడీఏ) సదస్సులో అమిత్ షా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు

తరువాయి 2లో

## చైనా వస్తువులను బహిష్కరిద్దాం

- గణేశ్ నిమజ్జన వేడుకల్లో
- చైనా వ్యతిరేక నినాదాలు




హైదరాబాద్: భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనం రోజు ఉండే సందడే వేరు. చిన్నా పెద్దా, పేద, ధనిక అన్న బేధం లేకుండా అందరూ నిమజ్జన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. గణనాథులకు శోభాయాత్ర నిర్వహించి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కొందరు సమాజానికి సందేశాలిస్తూ ఆకట్టుకుంటారు. అలా ఓ వినాయక మండపానికి చెందిన భక్తులు చె%నాకు వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆకట్టుకున్నారు. తమ వినాయకుడిని నిమజ్జనం కోసం తరలిస్తూ చైనా వస్తువులను నిషేదిద్దాం అంటూ ప్లకార్డులు ప్రదర్శించి... ఇండియన్ ఆర్మీ జిందాబాద్... భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఇది అందరికీ ఆకర్షించింది.

డోక్లాం సరిహద్దు విషయంలో చైనా

తరువాయి 2లో

## వైజ్ఞానిక ప్రదర్శనతో పరిశోధనపై ఆసక్తి



హైదరాబాద్: సీఎస్ఐఆర్ ప్లాటీనం జూబ్లీ సందర్భంగా ఐఐసీటీ జహీర్ మెమోరియల్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసి వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థలు తమ తమ పరిశోధనలను ప్రదర్శనలో ఉంచడంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు భారీగా తరలివస్తున్నారు. సీఎస్ఐఆర్ కింద 38 లాబొరేటరీలోని వివిధ విభాగాల పరిశోధనలను ప్రదర్శనలో ఉంచారు. మూడు రోజులు వేలాది మంది విద్యార్థులు ఈ ప్రదర్శన తిలకించగా సోమవారం ఒక్క రోజే కనీసం మూడు వేల మంది విద్యార్థులు హాజరైనట్లు ఐఐసీటీ అధికారులు తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనకు వచ్చిన విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్ఫదాన్ని పెంపొందించడానికి శాస్త్రవేత్తలు తమ తమ విభాగాల్లో చేస్తున్న పరిశోధనలపై విద్యార్థులకు వివరించి వారిలో ఆసక్తిని కలిగించే ప్రయత్నం చేశారు.

**తుపాను తట్టుకునే వరి వంగడాల తయారీకి ప్రయత్నం**

**సీసీఎంబీ ప్రధాన శాస్త్రవేత్త, డా.రమేష్‌సొంటి**

ఎండాకుతెగులు వరి పంటకు సోకితే రైతు ఏం చేయలేని పరిస్థితి. ఈ సమస్యతో దిగుబడి తగ్గి రైతులు నష్టాల భారిన పడుతున్నారు. అలాంటి సమస్యకు పరిష్కారం చూపాం.ప్రస్తుతం సాంబామసూరి వరి వంగడాలను కొత్తగా ఎండాకు తెగులును తట్టుకునే విధంగా విత్తనాలకు తయారుచేయాలని సంకల్పించాం. ప్రస్తుతం అభివృద్ధి చేసిన సాంబామసూరి వరిని దేశవ్యాప్తంగా 1.30.000 హెక్టారుల విస్తీర్ణంలో సాగుచేస్తున్నారు. తుపానుల సమయంలో పంటల దిగుబడి తగ్గిపోకుండా తుపాన్ ప్రభావాన్ని తట్టుకునే విధంగా కొత్త రకం వంగడాలు తయారు చేయడానికి పరిశోధనలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. త్వరలోనే

తరువాయి 2లో

## ప్రలోభాలకు గురిచేశారు



శ్రీకాకుళం: తన పాలనపై సీఎం చంద్రబాబుకే నమ్మకం లేదని వైఎస్సార్ సీపీ నాయకుడు ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికల్లో మూడు పీలతో గెలిచామని చంద్రబాబు ఒప్పుకున్నారని తెలిపారు. అందుకే పోల్, పొలిటికల్, పబ్లిక్

తరువాయి 2లో




## టేకిట్ ఈజీ




సియం అలా అన్నారని... త్వరగా తన వర్గీయుల ఫైళ్ళన్నీ ఓకె చేసేస్తున్నాడు !!

## తల్లిదండ్రుల తర్వాత స్థానం పూజ్యనీయులైన గురువుదే

### ఏపీ సీఎం చంద్రబాబు



విజయవాడ: జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ఎక్కువగా రుణపడి ఉండేది గురువులకేనని.. ప్రపంచంలో ఎవరినైనా మార్చగలిగే శక్తి ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో గరు పూజోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ

తరువాయి 2లో

# ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం




రాయగడ : సంఘంలో సభ్యులంతా ఐకమత్యం, క్రమశిక్షణగా ఉంటేనే ఎలాంటి సమస్యలైనా పరిష్కారం అవుతాయని సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్ పట్నాయక్ అన్నారు. బ్యాంకు కాలనీ శ్రీమజ్జిగౌరీ కార్పెంటర్స్ అసోసియేషన్ 31వ వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సంఘం అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మహేష్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సంఘం సభ్యులు అంతా ఒక్కమాట మీద నిలబడి సీనియర్ సభ్యులకు గౌరవం ఇస్తూ ఉండటం వలన నేటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంఘం నడుస్తోందన్నారు. ప్రతి పనిలో పోటీతత్వం ఏర్పడటమేకాక ఇతర రాష్ట్రాల నుంచి నైపుణ్యం గల కార్పెంటర్లు ఇక్కడకు వచ్చి పనులు చేసుకుంటున్నారన్నారు. ఆధునిక సాంకేతికత వినియోగించుకుంటే సకాలంలో పనులుపూర్తి చేస్తు న్నట్లే ఇక్కడ వారూ వారికి ధీటుగా నైపుణ్యం సంపాదించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణ ఠాణా ఐఐసీ ఆర్.కె.పాత్ర్ గౌరవ అతిథిగా పాల్గొని కార్పెంటర్స్ సంఘం సభ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సోంబాబు, పూర్వ అధ్యక్షుడు ఎ.జగన్మోహన్, నారాయణరావు, ఆర్చిడ్‌ప్లై పరిశ్రమ మేనేజర్ పాల్గొని ప్రసంగించారు

## మధుమేహ వ్యాధిగ్రస్తులకు జాగ్రత్త ముఖ్యం

చెన్నై : మధుమేహ వ్యాధిగ్రస్తులు పాదాలు పరీక్షించుకోవాలని మణిపాల్ వర్సిటీ డయాబెటిక్ ఫుట్‌కేర్ రీసెర్చి ప్రొఫెసర్ డాక్టర్ జి.అరుణ్ మైయా సూచించారు. శ్రీ రామచంద్ర విశ్వ విద్యాలయంలోని కమలం రామస్వామి ఉడయార్ కేంద్రంలో ఫిజియోథెరపీపై సోమవారం ఆయన మాట్లాడుతూ.... ప్రపంచంలో ప్రతి 30 సెకండ్లలో ఒక మధుమేహ వ్యాధిగ్రస్తుడు పాదాలను కోల్పోతున్నారని ఆవేదన చెందారు. ప్రస్తుతం మన దేశంలో 61 మిలియన్ల మంది వ్యాధితో భాదపడుతున్నారని తెలిపారు. అధిక బరువున్న వారిలో కొందరికి స్పర్శ తగ్గడం, కండరాల బలహీనత, క్రమంగా నొప్పులు ఎక్కువవడం కనిపిస్తాయని పేర్కొన్నారు. ఏడాదికొసారి వె%ద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అల్సర్ సమస్య ఉన్నవారు నెలకొసారి ఇలా చేసుకొంటూ... మందులు తప్పనిసరిగా వాడాలన్నారు. మెరుగైన వైద్య చికిత్సతో పాటు జీవన శైలి మార్చుకోవాలని సూచించారు.

## హద్దుమీరితే కఠిన చర్యలు: సిద్ధు

బెంగళూరు : చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భాజపా నేతలు తలపెట్టిన మంగళూరు చలో అందోళన నేపథ్యంలో హెచ్చరించారు.

ఆయన బెంగళూరులో మాధ్యమ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన చేపట్టే అధికారం అందరికీ ఉంది. శాంతి భద్రతలకు ఎట్టి పరిస్థితిలోనూ విఘాతం కలగరాదు.

అదుపు మీరి ప్రవర్తిస్తే సహించేది లేదుఅని పునరుద్ఘాటించారు. మంగళూరులో భాజపా చేపట్టిన ఆందోళన వల్ల శాంతి భద్రతలకు ముప్పు కలగకుండా నివారించేందుకు తగిన చర్యల్ని తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించినట్లు హోం మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. విధానసౌధలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కల్పితాలతో ప్రజల్ని రెచ్చ గొట్టడం కమలనాథులకు అలవాటేనని వ్యాఖ్యానించారు.

మంగళూరు క్రీడాంగణంలో గురువారం నిర్వహించే ర్యాలీకి రెండున్నర లక్షల మంది యువమోర్చా కార్యకర్తలు, అభిమానులు హాజరు కానున్నారని విధానసభలో విపక్ష ఉపనాయకుడు, హోం శాఖ మాజీ మంత్రి ఆర్.అశోక్ తెలిపారు.

ప్రభుత్వం ఆ ర్యాలీ జరగకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది. అది ఎన్నటికీ సాధ్యం కాదు. మేము చట్ట బద్ధంగానే ర్యాలీలు, నిరసన ప్రదర్శనల్ని నిర్వహిస్తాం.

దీన్ని ప్రభుత్వం ఎలా అడ్డుకుంటుందో మేమూ చూస్తాంఅని సవాలు విసిరారు. సుమారు పది వేల మోటారు సైకిళ్లలో ర్యాలీ సాగుతుందని చెప్పారు.

## స్థానిక ఎన్నికలను నవంబరు 17లోగా నిర్వహించండి

### రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశం



చెన్నై : స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వచ్చే నవంబరు 17లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మద్రాసు హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ ఇందిరా బెనర్జీ, జస్టిస్ ఎం.సుందర్‌లతో కూడిన హైకోర్టు ప్రథమ ధర్మాసనం ముందుకు స్థానిక ఎన్నికల నిర్వహణపై దాఖలైన పిటిషన్ విచారణకు వచ్చింది. సెప్టంబరు 18లోపు నోటిఫికేషన్ విడుదల చేయాలని, నవంబరు 17లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది. వాస్తవానికి గతేడాది అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సి ఉంది. కోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో డిసెంబరు 31లోపు నిర్వహించేందుకు కోర్టు ఆదేశించింది. ఈ విషయంలో డీఎంకే, ఎన్నికల సంఘం, ఇతరులు తదితరాలు దాఖలు చేసిన పిటిషన్ల నేపథ్యంలో వాదనలు జరు గుతూ వచ్చాయి. ఎన్నికల నిర్వ హణకు సరైన సమయాన్ని వెల్లడించాలంటూ ఈ ఏడాది జులైలో రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశించింది. రిజర్వేషన్లు, ఇతర అంశాల నేపథ్యంలో కచ్చితమైన సమయాన్ని ఈసీ సూచించలేక పోయింది. ఆరు నుంచి పది పేజీలతో కూడిన నాలుగు లక్షల 90 వేల అఫిడవిట్లను క్రోడీకరించడానికి కొంత సమయం పడుతుందని వెల్లడించింది. అనంతరం దీనిపై ఒక నివేదికను ఈసీ హైకోర్టుకు సమర్పించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆగస్టు ఒకటిన కోర్టు తీర్పును రిజర్వులో ఉంచింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై దాదాపుగా ఏడాది కాలంగా విపక్షాలు కూడా ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్నాయి. వెంటనే నిర్వహించాలని ఇప్పటికే పలుసార్లు డిమాండ్ చేశాయి. కోర్టులో వాదనలు కొనసాగుతుండటంతో తేదీపై సందిగ్ధత కొన సాగుతూ వచ్చింది.

ఈ నేపథ్యంలో మద్రాసు హైకోర్టు ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు నవంబరు 17లోపు స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాలని ఆదేశించింది. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల నిర్వహణలో ప్రస్తుతం స్థానిక సంస్థలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం, రద్దు తదితర అంశాల నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం రూ.175 కోట్లు నష్టపోయిందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

## లింగాయతకు రాజ్యాంగబద్ధ గుర్తింపు ఇవ్వాలి

రాయచూరు : లింగాయత్ ధర్మానికి రాజ్యాంగబద్ధమైన గుర్తింపు ఇవ్వాలని వీరశైవ సమాజం, బసవ కేంద్రం, లింగవంత నౌకర్ల క్షేమాభివృద్ధి సంఘం, వీరశైవ రుద్రసేనా ఒత్తిడి తెచ్చింది. ఈ మేరకు జిల్లాధికారి కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లాధికారి కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందచేశారు. 900 ఏళ్ల చరిత్ర లింగాయత ధర్మానికి ఉన్నట్లు తెలిపారు. 12వ శతాబ్దంలోనే బసవణ్ణ బసవ కల్యాణలోని అనుభవ మంటపాన్ని స్థాపించి అణగారిన వర్గాల ప్రజలు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించారన్నారు. శరణుల అనుభవాల నుడిలు ఇప్పటి సాహిత్య సమానతకు సంకేతమన్నారు.

## 22 నుంచి దసరా చలనచిత్రోత్సవం

మైసూరు : దసరా చలనచిత్రోత్సవాల్ని ఈనెల 22 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. ఉత్సవాల లాంఛనాన్ని విడుదల చేసిన అనంతరం జిల్లా అధికారి డి.రందీప్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈనెల 21న కళామందిరలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉత్సవాల్ని ప్రారంభిస్తారు. 22 నుంచి సినిమాల ప్రదర్శన ఉంటుంది. వివిధ భాషల ఉత్తమ సినిమాలతో పాటు 28 కన్నడ సినిమాల్ని వీక్షించే సదుపాయం ఉంటుంది. ప్రదర్శనకు రూ.30 ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. సమాచారశాఖ కార్యాలయంలో ఇతర వివరాలను తెలుసుకోవచ్చు.


## ప్రదర్శన కళలతో సంస్కృతి పరిరక్షణ

బెంగళూరు సిటీ: ప్రదర్శన కళల ద్వారా భారతీయ సంస్కృతిని పరిరక్షించవచ్చని సంగీత నాటక అకాడమీ రత్న- పద్మశ్రీ డాక్టర్ సునీల్ కొఠారియా అన్నారు. ఆయన సోమవారం స్థానిక రేవా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్సును ప్రారంభించి ప్రసంగించారు. శాస్త్రీయ నృత్య రీతుల్లో భారతీయ సంస్కృతి ప్రస్ఫుటిస్తుందన్నారు. మానసిక, శారీరక పరిణితి ప్రదర్శన కళలతో సాధ్యమన్నారు. విశ్వవిద్యాలయ కులపతి డాక్టర్ పి.శ్యామరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి నృత్య మండలి సభ్యులైన డాక్టర్ వసంత్ కుమార్ మార్గదర్శకత్వంలో ఈ విభాగాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కూచి పూడి, భరతనాట్యంలో సర్టిఫికేట్, డిప్లొమో, మాస్టర్ కోర్సులను ఈ విభాగం ద్వారా నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో ఉప కులపతి ఆచార్య ఎస్.శవై.కులకర్ణి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిరసన ర్యాలీ

కొరాపుట్ : పట్టణంలో వైద్యకళాశాలను సీఎం ప్రారంభించడంతోపాటు బిజద కృషి అని చెప్పడంపై కాంగ్రెస్ కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న జయపురం ఎమ్మెల్యే తారాప్రసాద్ వాహినిపతి మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం వైద్య కళాశాల మంజూరు చేసి, నిధులు విడుదల చేస్తే అధికార పార్టీ బిజద, కేంద్రం ప్రభుత్వం భాజపా అంతా తామంటే తాము చేశామని గొప్పలకు పోతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బిజద ఖనిజ సంపదను దోచేస్తోందని, మైనింగ్ అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆదివారం రాత్రి కొరాపుట్ ఆరోగ్య కేంద్రంలో వె%ద్యుల నిర్లక్ష్యానికి బలైన యువకుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. కొరాపుట్ ఎమ్మెల్యే కృష్ణసాగరియా, లక్ష్మీపురం ఎమ్మెల్యే కైలాస్‌కులసికలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎంతో చేస్తోంది: నారాయణరావు



పర్లాఖెముండి : గ్రామాల అభివృద్ధికి గ్రామీణ ప్రజలు సంక్షేమానికి, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని మాజీ ఎమ్మెల్యే కె.నారాయణరావు అన్నారు. పర్లాఖెముండిలో మా గ్రామం.. మా ఉన్నతి కార్యక్రమాన్ని బిజద నిర్వహించింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ పథకాలన్నింటిని ప్రజలు తెలుసుకోవాలని, అర్హులైన వారందరూ లబ్ధిపొందుతున్నదీ లేనిదీ మనం గమనించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా బహుళ ప్రయోజనాలుగల కార్యక్రమాలను ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ చేపట్టారని చెప్పారు. వర్గాలు, కీచులాటలు లేకుండా పార్టీని, ప్రభుత్వాన్ని నవీన్ పట్నాయక్ నడిపిస్తున్నారని బిజద జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్ అన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలన్న భావంతో ముఖ్యమంత్రి చేసిన సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మనం గ్రామాలపై దృష్టి సాధించాలన్నారు. రాష్ట్రానికి నిధులు సమకూర్చలేని పార్టీల నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. యువ బిజద జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ, బిజద పట్టణ అధ్యక్షుడు బప్పి, కాశీనగర్ సమితి అధ్యక్షుడు చిత్రి సింహాద్రి, నరసింగపట్నాయక్, పార్టీ పరిశీలకుడు కె.అనీల్, బ్రహ్మపుర బిజద నాయకుడు టి.గోపి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## గంగమ్మ ఒడికి చేరిన మహాగణపతి

11 అడుగుల వెడల్పు గల భారీ వాహనంపై గణనాథుడు హుస్సేన్‌సాగర్‌కు బయలుదేరాడు. భక్తజనం అడుగడుగునా మహాగణపతికి నీరాజనం పలికారు. అధికారులు అన్ని చర్యలు తీసుకోవడంతో అనుకున్న సమయానికే గణేశుడు ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నాడు. అనంతరం ట్రాలీ నుంచి విగ్రహాన్ని దించి భారీ క్రేన్ సాయంతో హుస్సేన్‌సాగర్ జలాల్లో నిమజ్జనం చేశారు.

జనసంద్రంగా ట్యాంక్‌బండ్ ..

ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు తరలివచ్చిన భక్తులతో ట్యాంక్‌బండ్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. నగరం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహాగణపతి గంగమ్మ ఒడిలోకి చేరుతున్న సమయంలో జయజయ ధ్వానాలు పలికారు.

గణేశ్ నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్టిష్ఠ చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## ప్రతీ ఏటా సరికొత్త రికార్డు

వ్యాప్తంగా ప్రత్యేకతను సంతరించుకున్న ఈ గణనాథుడు లడ్డూ వేలంలో ఏటా సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాడు. గత 23 ఏళ్లుగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ లడ్డూ గతేడాది వేలంలో రూ.14.65లక్షలకు స్థానికేతరుడు స్కైల్యాబ్‌రెడ్డి దక్కించుకోగా.. ఈ ఏడాది రూ.95వేలు ఎక్కువ ధర పలికింది.

ఆనందంగా ఉంది

బాలాపూర్ లడ్డూను జీవితంలో ఒక్కసారైనా దక్కించుకోవాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. ఇన్నాళ్లకు ఆ కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉంది. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నా.

## తల్లిదండ్రుల తర్వాత స్థానం పూజ్యనీయులైన గురువుదే

కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అవార్డులు అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కంటే పవిత్రమైనది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా ఉపాధ్యాయుడికి సాటిరాదు. మా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. అందుకే బడ్జెట్‌లో రూ.23వేల కోట్లు కేటాయించాం. రాష్ట్రాన్ని విద్యా కేంద్రంగా మార్చేందుకు అమరావతిలో 20కి పైగా అత్యున్నత జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం. అని చెప్పారు.

ఉపాధ్యాయ పురస్కారాల కోసం మొత్తం 131 మందిని ప్రభుత్వం ఎంపిక చేసింది. పాఠశాల విద్యాశాఖ నుంచి 58 మంది, ఇంటర్మీడియట్ విద్య నుంచి 13 మంది, కళాశాల విద్య నుంచి 51 మంది, సాంకేతిక విద్య నుంచి ఐదుగురు, భాషా సాంస్కృతిక శాఖ నుంచి మరో నలుగురు ఉన్నారు. వీరందరికీ రూ.20వేల రివార్డుతో పాటు శాలువా, ట్యాబ్, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి టీవీఎస్ సంస్థ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ద్విచక్రవాహనాలను అందజేసింది.

## చైనా వస్తువులను బహిష్కరిద్దాం

ఇటీవల దుందుడుకుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. దీన్ని భారత్ సమర్థంగా ఎదుర్కోవడంతో డ్రాగన్ దేశం వెనక్కి తగ్గింది. అయినప్పటికీ చైనా భారత్‌పై ద్వేషాన్ని హెచ్చరికల రూపంలో వెళ్లగక్కుతూనే ఉంది. దీంతో చైనా వస్తువులు వాడొద్దంటూ సోషల్ మీడియాలో ఉద్యమం ప్రారంభమైంది. గణేశ్ నిమజ్జన వేడుకల్లోనూ ఈ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం చర్చనీయాశంమైంది.

మేనేజ్‌మెంట్ల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. మేనేజ్‌మెంట్ ద్వారా గెలవగలమనే నమ్మారని, ఇందులో భాగంగానే నంద్యాల ప్రజలను ప్రలోభాలకు గురి చేశారని ఆరోపించారు.

నంద్యాల ఉప ఎన్నిక నోటిఫికేషన్ రావడానికి వారం రోజుల ముందు 2 వేల 500 ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, 6 వేల ట్రాక్టర్లు పంపిణీ చేశారని వెల్లడించారు. 3 వేల మందికి అదనంగా పెన్షన్లు, 4 వేల మందికి తెల్లకార్డులు, 2 వేల మంది విద్యార్థులకు కంప్యూటర్లు ఇచ్చారన్నారు. రూ. 1200 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని చెప్పారు. టీడీపీని గెలిపించకుంటే పనులు ఆగిపోతాయని జనాన్ని భయపెట్టారని ఆరోపించారు. రేషన్‌కార్డులు, ఇళ్ల పట్టాలు వెనక్కు తీసుకుంటామని బెదిరించారని దుయ్యబట్టారు. ఒక్కో ఓటుకు రూ. 5 వేలు ఇచ్చి దేవుడిపై ప్రమాణం చేయించుకున్నారని వెల్లడించారు. అన్నిరకాల మేనేజ్‌మెంట్లు చేసి నంద్యాల ఉప ఎన్నికలో గెలిచారని అన్నారు. వైఎస్సార్ సీపీ నేతలకు తమకు టచ్‌లో ఉన్నారని చంద్రబాబు చెబుతున్నారని, కానీ లక్షలాది మంది ప్రజలకు తమకు టచ్‌లో ఉన్నారని ధర్మాన పేర్కొన్నారు. చంద్రబాబు అవినీతి పాలన పోవాలని ప్రజలంతా కోరుకుంటున్నారని చెప్పారు.

నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో చంద్రబాబు నైతికంగా గెలవలేదన్నారు. ఒకవేళ నిజంగా గెలిచామని నమ్మకముంటే పార్టీ ఫిరాయించి మీ దగ్గరున్న 20 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. 2004 నుంచి సుమారు 50 ఉప ఎన్నికలు జరిగాయి.. ఎప్పుడైనా గెలిచారా? అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు అధికారం ఉంది కాబట్టే గెలిచారని వ్యాఖ్యానించారు. టీడీపీ నేతలు ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితులు లేవన్నారు. నంద్యాల రూ. 1200 కోట్లు ఇచ్చారు, మాకు ఎందుకు ఇవ్వరని ప్రజలు పశ్నించేందుకు సిద్ధంగా ఉన్నారని ధర్మాన చెప్పారు.

## అభివృద్ధికి ఆ రాష్ట్రాలే కీలకం...

చేశారు. బంగ్లాదేశ్‌తో భూ సరిహద్దు ఒప్పందం ఈ ప్రాంత అభివృద్ధిలో మైలురాయి వంటిదని పేర్కొన్నారు.

ఎన్ఈడీఏ రాజకీయ వేదికే కాకుండా ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల సంస్కృతికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు. తదుపరి ఎన్ఈడీఏ భేటీలో ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొంటారని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశానికి అస్సాం, మణిపూర్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు హాజరయ్యారు.

## వైజ్ఞానిక ప్రదర్శనతో పరిశోధనపై ఆసక్తి

ఆదిశగా పనులు ప్రారంభిస్తాం.

భౌతిక శాస్త్రం నిత్యం వాడుకలో ఉంది

- ఎన్‌జీఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డా.శ్రీనగేష్

భూ భౌతిక శాస్త్రం నిరంతరం వాడుకలో ఉంది. నడిచినా, సైకిల్ తొక్కినా, కారులో వెళ్లినా భౌతికశాస్త్రం ప్రభావమే. ఇంతటి ప్రాధాన్యత ఉన భూ భౌతిక శాస్త్రంపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి. ఈ విభాగంపై ఆసక్తి పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. పరిశోధనల రంగంతో పాటు భూభౌతిక శాస్త్రం అధ్యయనంతో ఎలాంటి ఉద్యోగాలు సాధించవచ్చునో వివరించారు.

## ప్రజావాణి సమస్యలను గడువులోగా పరిష్కరించాలి

జేసీ, డీఆర్‌ఓ, సీపీఓలతో కలిసి ఆమె పిటీషన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేటగిరిల వారీగా అర్జీలను వర్గీకరించి కేటగిరి-ఏకు గరిష్టంగా ఏడు రోజుల్లో, కేటగిరి-బీలోని వాటికి 15 రోజుల్లో పరిష్కరించి ప్రజావాణిపై ప్రజలు పెట్టుకొన్న నమ్మకాన్ని నిజం చేయాలన్నారు. జేసీ ప్రశాంతి, డీఆర్‌ఓ సతీశ్‌చంద్ర, సీపీఓ బలరాం, ఎస్ఈఎం శ్రీవత్స కృష్ణ, డీఎస్‌ఓ రాథోడ్, ఆర్‌డీఓ చంద్రకళ పాల్గొన్నారు.

ఇప్పటికీ 256 పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ధూల్‌పేట గుడుంబా తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు చేపట్టిన చర్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ధ్రువీకరించాలన్నారు. ఒక్కో యూనిట్‌కు ప్రభుత్వం రూ.2 లక్షల విలువె%న సామగ్రిని అందజేస్తుందన్నారు.

## ప్రపంచంలో గాంధీ స్ఫూర్తితోనే పోరాటాలు

పోరాటం చేసి ప్రపంచ గతిని మార్చిన గొప్ప వ్యక్తి గాంధీ అన్ని శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి అన్నారు. వీణవంక మండలంలోని గన్ముకుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కట్టా రాజశేఖరాచారి తన స్వగ్రామంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యం విస్తరించిన సమయంలో శాంతి, అహింస సిద్ధాంతంతో తెల్లదొరలను గడగడలాడించిన గొప్ప వ్యక్తి గాంధీ అని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతి, అహింసతో తెలంగాణ సాధించారన్నారు. ప్రపంచాన్ని ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి గాంధీ గురించి ప్రస్తుత సమాజానికి ఎంతో తెలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి రావడానికి కారణం కట్టా రాజశేఖరాచారి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజశేఖరాచారి విగ్రహ వితరణ చిన్నదే అయినా దానిలో అంతరంగం గొప్పదని అన్నారు. త్వరలో తెలంగాణ ప్రభుత్వం రూ.200 కోట్లతో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక తయారు చేస్తుందని ఆయన చెప్పారు. గన్ముకులకు వచ్చిన మధుసూదనాచారిని మండలంలోని విశ్వబ్రాహ్మణులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మధుసూదనాచారిని, విగ్రహధాత రాజశేఖరాచారిని సన్మానించారు.

# అమరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలి

### గోడప్రతులను విడుదల చేసిన నాయకులు



శాంతినగర్: ప్రజలను ఇక్కట్లకు గురిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వతీరును నిరసిస్తూ తెలంగాణ ఐకాస ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అమరుల స్ఫూర్తి యాత్రను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని తెఐకాస జిల్లా సమన్వయకర్త రావుల శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెఐకాస, తెవివి, వివిధ సంఘాల నాయకులతో కలిసి యాత్రకు సంబంధించిన గోడప్రతులను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అమరుల ఆత్మత్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన వారి ఆశయా లకు వ్యతిరేకంగా అప్రజాస్వామికంగా కొనసాగు తోందన్నారు. తెలంగాణ ప్రజలను ఐతన్యపర్చేందుకు యాత్ర చేపట్టారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పాలన చేస్తూ ప్రజలను ఇక్కట్లకు గురిచేస్తుందన్నారు. ప్రజలను జాగృతం చేయడంతో పాటు తెలంగాణ పని తీరును ఎండగట్టేందుకు తెఐకాస రాష్ట్ర ఛైర్మన్ కోదండరామ్ రాష్ట్ర వ్యాప్తంగా యాత్రను చేపట్టారన్నారు. యాత్రలో వివిధ జిల్లాల తెఐకాస నాయకులు పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో తెఐకాస జిల్లా కోఛైర్మన్లు సామలప్రశాంత్, బాలశంకర్‌కృష్ణ, తెవివి జిల్లా నాయకుడు దొంతుల ప్రవీణ్‌కుమార్, నాయకులు ఇండ్ల అశోక్, జుగ్నక్ హన్మంత్, పి.విజయ్, సికేందర్, గంగాధర్, పతిహార ప్రభాకర్, శ్రీనివాస్, ఎండీ ఫయాజ్, నారాయణ షెండే తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ పాలసీని విరమించుకోవాలి

భువనగిరి: నూతన ఎక్సైజ్ పాలసీని విరమించుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బట్టుపల్లి అనూరాధ, ప్రధాన కార్యదర్శి కీసరి అరుణ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో పట్టణంలోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఐద్వా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే మద్యం వ్యసనంతో వందలాది కుటుంబాలు వీధిన పడ్తుంటే ప్రభుత్వం ఇప్పుడున్న 2200 దుకాణాల సంఖ్య ను 3000కు పెంచడం సరికాదన్నారు. మద్యం దుకాణాలు పెంచ డం ద్వారా వందలాది కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం హానికరం అంటూ ప్రచారం నిర్వహిస్తూనే, మద్యం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజలను ప్రభుత్వం వ్యసన పరులుగా మారుస్తుందని ఆరోపించారు. జాతీయ రహదారులకు 500 మీటర్ల పరిధిలోని దుకాణాలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం జిల్లా ఎక్సైజ్ అధికారి కృష్ణప్రియకు నాయకులు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మంజుల, అలివేలు, స్వరూప, మహేశ్వరీ, లత, కళమ్మ, అనిత, జ్యోతి, మంగ, లక్ష్మి పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

# ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి కృషి

### మన్యంలోని వాగులపై వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి



టేకులపల్లి : ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మండలంలోని మద్దిరాల వాగుపై రూ.1.77కోట్లు, ఎర్రాయి గూడెం వాగుపై 1.60, బోడు కొత్తగూడెంలో వాగుపై రూ.54లక్షల నిధులతో నిర్మించ నున్న వంతెనలకు మంత్రి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ప్రసగించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే టేకులపల్లి మండలంలో వంతెనల నిర్మాణానికి రూ.50కోట్లు కేటాయించామని తెలిపారు. జిల్లాలోని మండలాల అభివృద్ధితో పాటు సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు వంటి వినూత్నమైన పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వంతెనలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి రాకపోకలు స్తంభిస్తున్నాయని తెలిపారు. అందుకే ఈ వాగులపై వంతెనలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత, జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్, ఎంపీపీ లక్ష్మి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సంస్థ, ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం: మంత్రి



మిర్యాలగూడ : రహదారి రవాణా సంస్థ, ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడలో నిర్వహించిన తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రాంతీయ సదస్సులో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రావిర్భావానికి ముందే సీఎం కేసీఆర్ ఆర్టీసీ ప్రైవేటీకరణను వ్యతిరేకించారని, స్వరాష్ట్రంలో ఉద్యోగుల ఐక్యతతో సంస్థను లాభాల బాట పట్టిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 వేల కుటుంబాలకు జీవనభృతి కల్పిస్తున్న ఆర్టీసీని సంరక్షించి వాటి ఫలాలను ఉద్యోగులకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సమాలోచనలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే హైదరాబాద్ సిటీ బస్సుల నిర్వహణకు ప్రతి ఏటా రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేయాలని జీహెచ్ఎంసీని ఆదేశించిన విష యాన్ని ఉద్యోగులు గుర్తించా లన్నారు. ఆర్టీసీ సంస్థ నష్టాలకు విధానపరమైన లోపాలే తప్ప కార్మికులు కాదన్నారు. ఇటీవల రీజియన్ పరిధిలో ఉద్యోగ, సిబ్బంది పట్ల అధికారుల వేధింపులు పెరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తా మన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆటోల్లో ఎక్కడం మాని, ఆర్టీసీ బస్సులు ఆశ్రయించాలన్నారు. ప్రతి బస్సులో 40 సీట్ల సామర్థ్యం మేర ప్రయాణికులు చేరితే ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం కార్మికుల హక్కులు కాలరాస్తే సహించేది లేదన్నారు. అలాంటి కార్మికులపై అదనపు పనిభారం మోపడం మానుకోవాలన్నారు. కార్మికులను శారీరక, మానసకి వత్తిడికి గురిచేసేలా ఉన్న ఏకపక్ష నిర్ణయాలను యాజమాన్యం ఉపసంహరించుకోవాలని, బేదిరింపు దోరణితో కాకుండా కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిచేత ఇష్టంగా పని చేయించుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా అన్ని డిపోల పరిధిలో టీఎంయూను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ మరో 20 ఏళ్ల వరకు తెరాస ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, బంగారుతెలంగాణ సాధనలో భాగంగా అన్ని డిపోలను లాభాల బాట పట్టిద్దామన్నారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్‌కు చెందిన పలువురు ఉద్యోగులు మంత్రి సమక్షంలో టీఎంయూలో చేరారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### డీఎఫ్‌వో పద్మజారాణి


పెద్దశంకరంపేట: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారిణి పద్మజారాణి సూచించారు. పెద్ద శంకరంపేట మండలంలో ఒకే రోజున లక్ష మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి, శంకరంపేట, కోలపల్లి గ్రామాల శివారులతో పాటు మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పచ్చదనాన్ని రక్షించి పెంపొందించుకునేందుకు అందరూ బాధ్యత వహించాలన్నారు. ఎంపీపీ రాయిని సంగమేశ్వర్, సర్పంచిలు విజయరామరాజు, జంగం శ్రీనివాస్, ఎంపీటీసీలు సుభాష్‌గౌడ్, సుశీల, కో-ఆప్షన్ సభ్యుడు సాజిద్, ఎంపీడీవో హరిసింగ్, ఏపీవో మహిపాల్‌రెడ్డి, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# రైతు సమన్వయ సమితుల ఏర్పాటు

### అభినందనీయం

ఎన్జీవోస్‌కాలనీ : రాష్ట్రంలో రైతును రాజును చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మార్త రాజయ్య పేర్కొన్నారు. హన్మకొండ ఎన్జీవోస్‌కాలనీలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు గొడుగు రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు పేదలకు చేరాలంటే రాజకీయాలకతీతంగా గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులే కమిటీలు ఎన్నుకోవాల్సిన అవసరముందన్నారు. గ్రామాలలో రైతు చైతన్య సదస్సుల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు వివరించి చైతన్యం కల్పించాలని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధి చేపట్టడం హర్షనీయమని, రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట సురేందర్, నాయకులు అల్లం రాజ్‌కుమార్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ద్వారా 94 వేల ఎకరాలకు నీరు: హరీశ్‌రావు



కొల్చారం: కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో 94 వేల ఎకరాలకు సాగు నీరు అందించి తీరుతామని భారీనీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. కొల్చారం మండలంలో ఆయన ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. రూ.40 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. కొల్చారంలో రూ.13 కోట్లతో నూతనంగా నిర్మించిన తెలంగాణ సాంఘుక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను, పోతంశెట్టిపల్లిలో విద్యుత్తు ఉపకేంద్రాన్ని, తుక్కాపూర్ వద్ద రూ.24.75 కోట్లతో మంజీరానదిపై నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు మెడిసిన్, ఇంజినీరింగ్ పోటీల పరీక్షల్లో ప్రతిభ చూపుతున్నారని, అంతటితో ఆగకుండా ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలని ఆకాంక్షించారు. ఒకేసారి 115 గురుకుల పాఠశాలలను ఆంగ్ల మాధ్యమంలో ప్రాంభించామని చెప్పారు. అనంతరం తుక్కాపూర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్ల కిందట ఇక్కడ పుట్టి మునిగి 36 మంది మృతిచెందారని, తెరాస అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయించి వంతెన నిర్మాణం చేపట్టి పూర్తిచేశామని, నేడు దీన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పేదింటి ఆడపిల్ల పెళ్లికి రూ.75,116 ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రైతుల వద్ద విద్యుత్తు బిల్లులు వసూలు చేస్తుండగా.. మన రాష్ట్రంలో 24 గంటల పాటు ఉచితంగా అందిస్తున్నామన్నారు. తెరాస హయాంలో ఎరువులకు, విత్తనాలకు కొరత లేదని, ఎకరాకు రూ.4 వేలు వంటి పథకాలు అన్నదాతల కోసమే అమలు చేస్తున్నామని చెప్పారు. గోదారి నీటితో కొల్చారం మండంలో 10 వేల ఎకరాలకు సాగు నీరందిస్తామని, సింగూరు నీటిని పూర్తిగా మెదక్ జిల్లాకు కేటాయించి సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. కాళేశ్వరం పూర్తయితే కాలంతో సంబంధం లేకుండా పంటలు పండించవచ్చన్నారు. ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బంగారు తెలంగాణలో భాగంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. పింఛన్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కల్యాణలక్ష్మి, రోడ్లు, కాలువలు, భూమి రికార్డులను సవరించుట, హరిత, ఆరోగ్య తెలంగాణ వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తుక్కాపూర్ వంతెనతో రెండు జిల్లాల ప్రజలకు రాకపోకలకు ఎంతో సౌకర్యం కలిగిందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ.. మంజీరా నది పరివాహక ప్రాంతంలో త్వరలోనే మంత్రి హరీశ్ పాదయాత్ర చేస్తారని, ఎలాగైనా మంజీరా ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని ప్రయత్నిస్తుమన్నారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఏటిగడ్డమాందాపూర్ వాసులు నూతన పాఠశాల భవనం గురించి వినతిపత్రం మంత్రికి అందించారు. స్థానిక గాయకులు వడ్ల కృష్ణమూర్తి స్వయంగా రాసి పాడిన పాటల సంపుటి సీడీలను ఆవిష్కరించారు. అలాగే గౌడిపల్లి సబ్ డివిజన్ ఆత్మకమిటీ ఛైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సభకు ప్రజలు భారీగా హాజరయ్యారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే



ఆదిలాబాద్ : చాలీచాలనీ వేతనాలతో ఇబ్బందులు పడుతున్న తమకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందేనని సర్వశిక్షా అభియాన్ ఒప్పంద ఉద్యోగుల సంఘం నేతలు స్పష్టం చేశారు. విధులు బహిష్కరించి జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట సమ్మెకు దిగారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, 12 నెలల వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే 22 రోజుల సాధారణ సెలవుల మాదిరిగా మంజూరుచేయాలని తెలిపారు. హెచ్‌ఆర్‌పాలసీ, ఆరోగ్యబీమా, పీఎప్ఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘాన్ని ఆదరించాలి

మణుగూరు : సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘాన్ని(జీఎల్‌బీకేఎస్) కార్మికులు ఆదరించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐ.కృష్ణ కోరారు. మణుగూరు ఇఫ్టూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంలో జాతీయ సంఘాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కోడ్ ఆఫ్ డిసీప్లేన్‌ను రద్దు చేయాలని, వార్షిక లాభాల్లో కార్మికులకు 30 శాతం వాటాను చెల్లించాలని కోరారు. కోల్ ఇండియాలో వారసత్వం మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగాలు ఇవ్వమని చెప్పిన యాజమాన్యంపై సమ్మెకు పూనుకోవాల్సిన ఆవశ్యకత ఎంతె%నా ఉందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు నాజర్‌పాషా, సిద్దయ్య, అశోక్, నాగేశ్వరరావు, రమేశ్, బ్రహ్మాచారి, యాకూబ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే చోరీ

రామాయంపేట: గుర్తు తెలియని దుండగులు తాళం వేసిన ఇంట్లోకి పట్టపగలే చొరబడి నగదు, బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిన ఘటన రామాయంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలో చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో టీచర్ కాలనీలో ఒంటరిగానే నివాసం ఉండే అరుణకుమారి ఏఎన్ఎంగా నిజాంపేట మండలంలోని కల్వకుంటలో విధులు నిర్వర్తిస్తున్నారు. రోజుమాదిరిగా విధులకు హాజరయ్యారు. ఈ క్రమంలో మధ్యాహ్నం దాటిన అనంతరం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు వారొచ్చి ఘటనాస్థలిని పరిశీలించారు. 14.4 బంగారు ఆభరణాలు, పది తులాల వెండి ఆభరణాలు రూ.60 వేలు అపహరించు కుపోయినట్లు పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్‌టీం సభ్యులు పరిశీలించి వివరాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగార్జునగౌడ్ వివరించారు.

# లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### 20 మందికి గాయాలు

సుజాతనగర్ : నిలిపి ఉన్న లారీని వెనుకనుంచి ఆర్‌టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఈ ఘటన వివరాల్లోకి వెళ్తే.. భద్రాచలం నుంచి హైదరాబాదు వెళుతున్న భద్రాచలం డిపోకు చెందిన బస్సు సుజాతనగర్ ప్రధాన కూడలి సమీపంలో అదుపుతప్పి రహదారి వెంబడి నిలిపి ఉంచిన సిమెంటు బూడిద ట్యాంకరు లారీని వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో 20 మంది బస్సు ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు ముందుభాగం తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో బస్సులో 48 మంది ఉన్నట్టు పోలీసులు తెలిపారు. క్షతగాత్రుల్లో నలుగురికి సుజాతనగర్ ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించారు. మిగిలిన వారిని కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లాడ మండలం కొర్నేపల్లికి చెందిన నాగరత్నం, ఖమ్మంకు చెందిన చిన్నారి సాత్విక్, రేపల్లెవాడకు చెందిన లాలయ్య, చిన్నంశెట్టి సత్యనారాయణ, రామప్ప తదితరులు తీవ్ర గాయాలైన వారిలో ఉన్నారు. డ్రైవర్ సీటు వద్ద ఛార్జింగ్‌కు పెట్టిన ఓ ప్రయాణికుని సెల్‌ఫోన్‌ను తిరిగి అతడికి ఇచ్చే క్రమంలో అది కిందపడటంతో కిందకు వంగిన బస్సు డ్రె%వర్ కోటేశ్వరరావు బస్సుపై అదుపును కోల్పోవడంతో ప్రమాదం సంభవించిందని ప్రయాణికులు తెలిపారు.

చుంచుపల్లి ఎస్ఐ వరుణ్ ప్రసాద్, సుజాతనగర్ సిబ్బందితో కలిసి వచ్చి ప్రమాద వివరాలు నమోదు చేసుకున్నారు. సమయానికి అంబులెన్సు అందుబాటులో ఉండకపోవడంతో తీవ్రగాయాలైన క్షతగాత్రులను ఎస్సై పోలీసు వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. మరో గంటలో ఇంటికి చేరుకుంటామనగా ఈ ప్రమాదం జరిగిందని కొర్నేపల్లికి చెందిన వృద్ధ మహిళ నాగరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంతో వినికిడి శక్తి కోల్పోయానని కొత్తగూడెంకు చెందిన రాజేష్ అన్నారు. క్షతగాత్రుల్లో ప్రాణాపాయ స్థితిలో ఎవరూలేరని సుజాతనగర్ పీహెచ్‌సీ సిబ్బంది తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

## కాంగ్రెస్ కోట బద్దలుకొట్టాలి

బీజేపీ ఏకచ్ఛత్రాధిపత్యాన్ని కోరుకుంటున్నదే తప్ప శత్రుపక్షాలు, మిత్రపక్షాలు అంటూ తేడా చూపించదని తాజా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణతో మరింత స్పష్టమైంది. పైకి ఎన్డీయే ప్రభుత్వమైనా ప్రధాని మోదీ ప్రాభవం ముందు మిత్రపక్షాలు వెలవెలబోతున్నాయి. మంత్రివర్గ మార్పులలో మిత్రపక్షాలకు చోటు దక్కకపోవచ్చు. కానీ సంకీర్ణ ప్రభుత్వమైనందు వల్ల కనీస మర్యాద అయినా దక్కుతున్నదా అనే అనుమానం కలుగుతున్నది. కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి మిత్రపక్షాల తోడ్పాటుతో అయినా సరే కేంద్రంలో అధికారం దక్కించుకోవాలని బీజేపీ తహతహలాడి ఎంతో కాలం కాలేదు. వాజపేయి అన్ని పక్షాలను కలుపుకొని పోతూ కేంద్రంలో అధికారం నిలబెట్టుకున్నారు. వాజపేయి హయానికి ఇప్పటి ప్రధాని మోదీ పాలనకు తేడా! వచ్చే ఎన్నికల నాటికి బీజేపీని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముం దుకు పోతున్న మోదీ- అమిత్ షా జోడీకి మిత్రపక్షాల ఉనికిని పెద్దగా పట్టించుకునే ధోరణి లేదు. అందుకే ఎన్డీయే కూటమి చచ్చిపోయినట్టే అని శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించింది. బీజేపీ పోకడను శివసేన వంటి పార్టీలు బహిరంగంగా నిరసించగలవు. కానీ మిగతా పక్షాలు మింగలేక, కక్కలేక మౌనం వహిస్తున్నాయి. వ్రతం చెడినా ఫలం దక్కాలన్నట్టు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ తన జేడీయూ పటాలంతో ఎన్డీయేలో కూడా చేరారు. కానీ కేంద్ర మంత్రివర్గంలో ఒక్క పదవి కూడా దక్కలేదు. మిత్రపక్షంగా కనీస గౌరవం కూడా దక్కడం లేదు. బీజేపీ లోక్‌సభ ఎన్నికలలోగా నితీశ్‌ను కొనసాగనిస్తుందా లేక జేడీయూను మింగేసి ముఖ్యమంత్రి పదవిని ఆక్రమించుకుంటుందా అనే సందేహానికి తావేర్పడ్డది. కేంద్ర మంత్రివర్గం అంటే అది దేశ సామాజిక స్వరూపానికి, రాజకీయ స్వభావానికి ప్రతిబింబంగా నిలువాలె. రాజ్యాంగబద్ధంగా అన్ని ప్రాంతాల, వర్గాల ప్రాతినిధ్య వేదికగా ఉండాలని లేనప్పటికీ, విస్తృత ప్రాతినిధ్యం వల్ల పాలనకు నైతికత లభిస్తుంది. ప్రజాస్వామ్యం స్థిరపడుతుంది. ప్రజామోదం లభిస్తుంది. కానీ ఇటీవలి కాలంలో ప్రధాని స్థానం బలపడటమే కాకుండా, రాజకీయ రంగంలో కేంద్రీకృత ధోరణులు పెరుగుతున్నాయి. మోదీ- అమిత్ షా నాయకత్వం ఎంత బలంగా ఉందో క్యాబినెట్‌ను పరిశీలిస్తేనే అర్థమవుతుంది. ప్రధాన శాఖలు పూర్తి విధేయులకే లభించాయి. ఆ విధేయులైనా ఆయా ప్రాంతాలలోని ప్రజా పునాది గల నాయకులతో నిండిపోయిందా అంటే అదీ లేదు. మాజీ అధికారులకూ స్థానం దక్కింది. ప్రధా ని మోదీ క్యాబినెట్‌లోని 27 మంది సహచరులలో పదమూడు మంది మంత్రి మాత్రమే లోక్‌సభ సభ్యులు. పద్నాలుగు మంది రాజ్యసభ నుంచి వచ్చినవారు. ఆర్థిక, రక్షణ, మానవ వనరుల అభివృద్ధి, వాణిజ్యం వంటి కీలక శాఖలు రాజ్యసభ సభ్యులే నిర్వహిస్తున్నారు. వివిధ రంగాల ప్రముఖులతో కళకళలాడే రాజ్యసభను తక్కువగా చూడకూడదు. ప్రజాక్షేత్రంలో గెలువ లేనంత మాత్రాన కొందరు నిష్ణాతుల సేవలను మంత్రుల స్థానంలో ఉపయోగించుకోవడం కోసం రాజ్యసభ దారి ఉన్నది. అయితే ప్రజలలో తిరిగి వారి మెప్పు పొందడానికి నిరంతరం ప్రయత్నించే వారికి దేశ సమస్యలు ఏమిటనేవి బాగా అర్థమవుతాయి. వీలైనంత వరకు ప్రజా క్షేత్రం నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యం ఉండాలె. రాజ్యసభ నుంచి లేదా రాజకీయేతర రంగాల నుంచి వచ్చిన వారితో మంత్రివర్గం ఎక్కువగా నిండిపోయే పోకడ అభిలషణీయమైనది కాదు. తమిళనాడుకు చెందిన నాయకురాలు నిర్మలా సీతారామన్‌కు రక్షణ కీలకమైన మంత్రిత్వ శాఖ దక్కడం విశేషమే. దేశ భద్రతకు సంబంధించిన క్యాబినెట్ కమిటీలో విదేశాంగ మంత్రి అయిన సుష్మా స్వరాజ్‌తోపాటు మరో మహిళకు స్థానం కల్పించినట్టయింది. అయితే సీనియర్ రాజకీయవేత్తకు కాకుండా, అప్పటి వరకు సహాయ మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్‌కు కట్టబెట్టడమంటే పరోక్షంగా ఆ శాఖను ప్రధాని తన చేతిలో పెట్టుకోవడమే. ప్రధాని మోదీ పార్టీ ప్రయోజనాలను, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మంత్రివర్గాన్ని నిర్మించారనేది స్పష్టం. బీజేపీ సుస్థిరత, విస్తరణ కోసం భిన్న ప్రాంతాలు, వర్గాలవారికి అవకాశాలు లభించాయి. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నందున ఆ ప్రాంతానికి చెందిన వీరేంద్ర పాటిల్‌కు క్యాబినెట్ లో స్థానం దక్కింది. సార్వత్రిక ఎన్నికలతో పాటు ఒడిషా ఎన్నికలు కూడా జరుగుతున్నాయి కనుక, ధర్మేంద్ర ప్రధాన్‌కు ప్రాధాన్యం పెరిగింది. ఉత్తర ప్రదేశ్‌లో వివిధ సామాజిక వర్గాల మధ్య సమతుల్యత సాధించడంలో భాగంగా శివ్ ప్రతాప్ శుక్లాకు అవకాశం లభించింది. జాతీ య రాజకీయాలలోని తాజా పోకడలను బట్టి ఆయా తెలంగాణ ప్రజలు గ్రహించవలసినది ఎంతో ఉన్నది. కేంద్రీకృత రాజకీయాలకు, ప్రాంతీయ ప్రయోజనాలకు మధ్య ఎప్పుడూ ఏదో స్థాయిలో వైరుధ్యం ఉంటుంది.

## మాజీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగల బీభత్సం

కాకినాడ : తూర్పు గోదావరి జిల్లా రాజోలు మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవీ సూర్యనారాయణరాజు నివాసంలో దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం అర్ధరాత్రి ఇంట్లోకి ముసుగు ధరించిన దుండగులు చొరబడి సూర్యనారాయణరాజు కుటుంబసభ్యులను కత్తితో బెదిరించారు.

రూ.3లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.75వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు ఎత్తుకుపోయారు. మంగళవారం ఫిర్యాదు అందుకున్న పోలీసులు క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌తో దర్యాప్తు ప్రారంభించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పుతిన్ వార్నింగ్



జియామెన్: వరుస అణు పరీక్షలతో ఉద్రిక్తతలు రేపుతున్న ఉత్తర కొరియా వివాదంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. ఉత్తర కొరియా విషయంలో దౌత్యపరమైన పరిష్కారానికి రాకపోతే.. ప్రపంచం పెను విపత్తును ఎదుర్కొనే అవకాశముందని హెచ్చరించారు. అణు పరీక్షల విషయంలో ఉత్తరకొరియాపై మరిన్ని ఆంక్షలు విధించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు.

హైడ్రోజన్ బాంబును పరీక్షించామని ఉత్తర కొరియా ప్రకటించడంపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కొరియాకు వ్యతిరేకంగా అత్యంత తీవ్రమైన నిర్ణయాన్ని తీసుకుంటామని అమెరికా హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చైనాలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న పుతిన్ స్పందిస్తూ.. రెచ్చగొట్టేరీతిలో ఉత్తర కొరియా అణుపరీక్షలు నిర్వహించడాన్ని రష్యా ఖండిస్తుందని తెలిపారు. అయితే, ప్రస్తుత తరుణంలో ఆ దేశంపై మరిన్ని ఆంక్షలు విధించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అభిప్రాయపడ్డారు.

## నల్లధనం ఎంత వెలికివచ్చిందో తెలియదు!




న్యూఢిల్లీ: పెద్దనోట్ల రద్దు తర్వాత ఎంత నల్లధనం వెలికివచ్చిందో తమకు సమాచారం లేదని ఆర్బీఐ పార్లమెంటు స్థాయి సంఘానికి తెలిపింది. అదేవిధంగా రద్దైన నోట్ల బదిలాయింపులో ఎంత అక్రమధనం చట్టబద్ధరూపంలో మార్పిడి అయిందో కూడా తెలియదని పేర్కొంది. నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ. వెయ్యి, 500 నోట్ల రద్దు నేపథ్యంలో రూ. 15.28 లక్షల కోట్ల రద్దైన నోట్లు తిరిగి బ్యాంకుకు వచ్చాయని, ప్రస్తుతం వీటి ధ్రువీకరణ ప్రక్రియ సాగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో ఈ లెక్కల్లో మార్పులు ఉండవచ్చునని ఆర్బీఐ వివరించింది. రానున్న కాలంలో రెగ్యులర్‌గా పెద్దనోట్ల రద్దు ప్రక్రియను కొనసాగించే అవకాశముందా? అని పార్లమెంటు స్థాయి సంఘం ప్రశ్నించగా.. సమాచారం లేదని ఆర్బీఐ బదులిచ్చింది.

దాదాపు రద్దైన నోట్లన్నీ తిరిగి కేంద్ర బ్యాంకుకు వివిధ రూపాల్లో రావడంతో పెద్దనోట్ల రద్దు విఫలమైందని, ఇది అర్థరహితమైన ప్రక్రియ అని మండిపడుతున్న సంగతి తెలిసిందే. నల్లధనాన్ని అణచివేసేందుకు నవంబర్ 8, 2016న పెద్దనోట్లను రద్దుచేస్తున్నట్టు ప్రధాని మోదీ ప్రకటించిన సంగతి తెలిసిందే. పెద్దనోట్ల రద్దు వ్యవహారాన్ని పరిశీలిస్తున్న ఆర్థిక వ్యవహారాల స్థాయీ సంఘం.. వివరాలు కోరడంతో ఆర్బీఐ ఈమేరకు తెలిపింది.

## చైనా చారిత్రక గుడిని కదిలిస్తున్నారు



బీజింగ్: మరో అరుదైన ప్రయత్నానికి చైనా వేదిక కాబోతుంది. సాధారణంగా ఒక ఇంటిని మరో స్థానంలోకి క్రేన్ ల సాయంతో తీసుకెళ్లటం లాంటివి చూస్తూ ఉంటాం. కానీ, ఓ పురాతన ఆలయాన్ని కాస్త ముందుకు కదిలించేందుకు (రీ లోకేషన్) చైనా అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు.

షాంగైలోని ప్రసిద్ధ యూఫో ఆలయాన్ని 30.66 మీటర్లు స్థాన చలనం చేసేందుకు సిద్ధం అయ్యారు. 1882 లో నిర్మితమైన ఈ బౌద్ధ ఆలయంను భద్రతా, విస్తరణ తదితర కారణాల వల్ల కదిలించాలని అధికారులు నిర్ణయించుకున్నారు. 18 మీటర్ల ఎత్తైన ఈ ఆలయాన్ని ఉత్తరం వైపుగా గుడిని కదిలించటంతోపాటు ఎత్తు పరంగా 1.06 మీటర్లు పెంచటం లాంటి మరమ్మత్తు పనులు కూడా చేయబోతున్నారంట.

ముందుగా హాల్ ను పునాది నుంచి వేరు చేసి ఓ వేదికపై తీసుకొస్తారు. ఆపై ట్రాక్ ల ద్వారా ముందుకు కదిలిస్తారు. హాల్ ఉన్న స్థానంలో మరో కట్టడం నిర్మించబోతున్నారంట. మూడు బౌద్ధ ప్రధాన విగ్రహాలకు కూడా స్థాన చలనం ఉండబోతుంది. తొలి ప్రయత్నంలో భాగంగా 90 సెంటీమీటర్లు కదిలించామని, వారంలోగా పనులన్నీ పూర్తి చేస్తామని ఇంజనీర్ లు వెల్లడించారు.

షాంగై పర్యాటక ప్రాంతాల్లో ఒకటిగా విరజిల్లుతున్న ఆ ఆలయాన్ని విస్తరించటం ద్వారా ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించేందుకు వీలుంటుందని టూరిజం శాఖ భావిస్తోంది. సాలీనా సుమారు 2 మిలియన్, పవిత్ర దినాల్లో లక్ష దాకా ప్రజలు సందర్శిస్తారని యూఫో ఆలయ నిర్వాహకులు చెబుతున్నారు.

## సమయం కవి

### దేవుని గుడిలో దివ్వెలు

కర్షకుడా - కర్షకుడా ఏకంకండి
ఏకమై యీ దేశాన్ని పాలించండి ॥కర్ష॥
పగలనక - రాత్రనక - ఎండనక - వాననక,
కొండలు - గుట్టలు పిండిగజేసి
బీడులు గాడులు ఏకం చేసి
సాగును సేసా ఓరన్నా
నాగలి పట్టే రైతన్న ॥కర్ష॥
నీరక్తపు బిందువులే, చెమటగా మారింది
ఆవిరైపోయింది - వర్షములా కురిసింది
బీటులైన భూమిన్నైన, వాడిపోయే సెల్లన్నైన
వర్షాలు కురిసినావి, వరిసేళ్లు పండినాయి
భూమాత మనపైన కరుణించింది
ధనలక్ష్మీ మన యింట వెలిసిల్లింది
పండుగలు వచ్చినాయి - బంధువులు వచ్చినారు
కొడుకులు కోడళ్లతోనూ - కూతుళ్ల అల్లుళ్లతోను
పిల్లా పాపలతోను చక్కనైన ఇల్లాలితో
హాయి హాయి గున్నావు ఓరన్నా- నీ స్వేచ్ఛకు
ఎదురులేదు రైతన్నా ॥కర్ష॥
వీధి వీధి జానపదలు - హరికథలు- బుర్రకథలు
సాములు గరిడీలు - బాజాలు భజంత్రీలు
ఇంటింటను శుభం పలుకు బసవుని మెడలో గంటలు
ప్రకృతిమాత నిలయమైన చల్లన్నైన పల్లెటూళ్లు
దేశానికి తిండిపెట్టే త్యాగధనులు రైతన్నలు
దేశమంతా వెలుగునిచ్చే దేవుని గుడిలో దివ్వెలు
రైతన్నలు దేవుని గుడిలో దివ్వెలు ॥కర్ష॥

...కవితా రచన
కొయ్య హరిహరరెడ్డి


## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : పూర్ణిమ మ.12.04; శతభిషం మ.1.36; రా.వ.8.06ల 9.43.

బుధవారం 06-09-2017

**మేషం** :ఊహించని సంఘటనలు జరుగును. ఆప్తిమిత్రులతో విరోధాలు, ప్రయాణాలయందు ఇక్కట్లు, ఆరోగ్యవిషయమై జాగ్రత్త అవసరం. ఔషధ సేవనం చేస్తారు. **వృషభం** : చేయి వృత్తి వ్యాపారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం బాగుండును. కొంత ఉపశాంతి కలుగుతుంది. ఆర్థిక సమస్యలు పరిష్కార మవుతాయి. లావాదేవీలు అనుకూలించును. బంధుమిత్రులతో ఇష్టాగోష్ఠి. **మిథునం** : నూతన వ్యవహారాలు లభిస్తాయి. క్లిష్ట సమస్యలనుంచి పరిష్కారం కలుగును. నూతన పరిచయాలు పెరుగును. ఆదాయం బాగుంటుంది. స్పెక్యులేషన్ అనుకూలం, తీర్థయాత్రలు చేయిదురు. **కర్కాటకం** : కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. సినిమా, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. విందులలో పరిమితి పాటించండి. **సింహం** : కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు. సతీసమేతంగా ఒక పుణ్య క్షేత్రాన్ని సందర్శిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. పాత మిత్రుల కలయిక సంతృప్తి నిస్తుంది. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభదాయకం. **కన్య** : బంధువుల ఆకస్మిక రాక ఇబ్బందిని కలిగిస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు ఫలిస్తాయి. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. రాజకీయాలలో వారు ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. **తుల** : ఎటువంటి సమస్యలనైనా ధీటుగా ఎదుర్కొంటారు. స్త్రీల వాక్ చాతుర్యంనకు, తెలివితేటలకు మంచి గుర్తింపు, రాణంపు లభిస్తుంది. శత్రువులు మిత్రులుగా మారుతారు. ప్రతిపనిలోను ఎదుటి వారిని గమనించి నిర్ణయాలు తీసుకోండి శుభం చేకూరుతుంది. మీ చిన్నారుల కోసం నూతన పథకాలు వేసి జయం పొంద గలుగుతారు. **వృశ్చికం** : స్త్రీలు విందు, వినోదాలలో చురుకుగా వ్యవ హరించి పలువురిని ఆకట్టుకుంటారు. ఇతరులకు వాహనం ఇవ్వ డం వల్ల ఇబ్బం దులు ఎదుర్కొక తప్పదు. సోదరీ సోదరులతో ఏకీభవించలేకపోతారు. **ధనుస్సు** : సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఖర్చులు అదుపు కోకపోగా మరింత ధనవ్యయం అవుతుంది. ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయం మీ కెంతో సంతృప్తినిస్తుంది. మిత్రులపై ఉంచిన నమ్మకం వమ్ము అయ్యే ఆస్కారం ఉంది. **మకరం** : పెంపుడు జంతువుల గురించి ఆందోళన చెందుతారు. స్త్రీలకు అలంకరణలు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. భాగస్వామిక వ్యాపారాల నుంచి విడిపోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. అందరితో కలిసి విందులు, వినోదాలలో పాల్గొంటారు. దూర ప్రయాణాలలో వస్తువులపట్ల మెళుకువ, ఏకాగ్రత అవసరం. **కుంభం** : ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు తాత్కాలికమేనని గమనించి శ్రమించండి అనుకున్నది సాధిస్తారు. ముఖ్యుల రాకపోకలు, ఊహించని ఖర్చులు ఎదుర్కొక తప్పదు. వివాహ, రుణ యత్నాలు అనుకూలించగలవు. **మీనం** :వ్యాపార లావాదేవీలు అనుకూలత. ఆర్థి కంగా బాగుంటుంది. పనులయందు కొన్ని ఇబ్బందులుండును.

## సంకీర్తన



## త్రినేత్రుని పరమేశ్వరుని మానస పుత్రిక శ్రీ మాతా మానసదేవి

త్రినేత్రుడైన పరమేశ్వరుని మానస పుత్రిక శ్రీ మాతా మానసదేవి. ఆమెను మనసారా పూజిస్తే భయంకరమైన కాల సర్పదోషాలు కూడా తొలగిపోతాయి. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లోని బిల్వపర్వతంపై వెలసిన ఆమె యుగయుగాలుగా భక్తులను తన చల్లనిచూపులతో సంరక్షిస్తున్నారు. ఆమె దయ వుంటే చాలు ఏమైనా సాధించవచ్చని కోట్లాదిమంది భక్తుల నమ్మకం. సర్పాలకు మానవులు తెలిసిగానీ తెలియక గానీ చేసిన పాపాలను అమ్మను స్మరిస్తేనే పొగొడుతుంది.

అందుకనే కాలసర్ప దోష నివారణకు ఆ మాతను ప్రార్థిం చాలి. అమ్మవారిని నిత్యం కొలిస్తే సకల సంపదలకు ఎటు వంటి లోటు వుండదని పురాణ గ్రంథాలు పేర్కొంటున్నాయి.

సర్పరక్షకురాలు

మాతా మానసదేవి అన్న వాసుకి. ఆమెను జరత్కారువు అనే మహర్షికిచ్చి వివాహం చేస్తారు. ఆమెకు మరోపేరు కూడా జరత్కారువు కావడం గమనార్హం. ఈ దంపతులకు అస్తీకుడు అనే పుత్రుడు జన్మిస్తాడు. ఒక రోజున జనమజేయ రాజు సర్పయాగం ప్రారంభిస్తాడు. తన తండ్రె%న పరీక్షిత్తు మహారాజును తక్షకుడు అనే నాగు చంపడంతో ఆయన ఆగ్రహం చెంది ఈ యాగం నిర్వహిస్తాడు. రుత్వికుల మంత్ర పఠనంతో భూమండలం మీద వున్న వేలాది నాగులు వచ్చి యాగంలో పడిపోవడం ప్రారంభించాయి.

నాగులలో శ్రేష్ఠున వాసుకి భీతిల్లితుండటంతో సోదరి మానసదేవి తన కుమారుడైన అస్తీకుడిని యజ్ఞం నిలిపివేసేందుకు పంపుతుంది. అస్తీకుని తల్లి నాగ స్త్రీ, తండ్రి బ్రాహ్మణ మహర్షి. ఒకే పేరుతో వున్న దంపతుల పిల్లలే యాగాన్ని నిలిపివేసేందుకు అర్హులు అని తెలియడంతో అస్తీకుడు ఆ కార్యాన్ని నెరవేర్చగలడని తల్లి భావించింది. యాగ ప్రదేశానికి వెళ్లిన అస్తీకునికి జనమజేయుడు సాదరంగా స్వాగతం పలుకుతాడు. ఏం కావాలో కోరుకోమన్న రాజును ఆయన తక్షణమే యాగాన్ని నిలిపివేయమని విన్నవిస్తాడు.

దీంతో మాటకు కట్టుబడిన జనమజేయుడు వెంటనే యాగాన్ని నిలిపివేయడంతో సర్పసంహారం నిలిచిపోయింది. దీంతో నాగజాతి అస్తీకునికి కృతజ్ఞతలు తెలిపింది. అందరూ ఆయన తల్లి మానసదేవి సమక్షానికి చేరుకొని నాగులను కాపాడినందుకు భక్తితో ప్రణమిల్లారు. సర్పజాతిని సంరక్షించిన మాతా మానసాదేవి అంటే నాగులకు విశిష్టమైన గౌరవం. అందుకే ఆమెను పూజిస్తే అన్ని సర్పదోషాలు తొలగి పోతాయి. సంతానలేమికి కూడా కాలసర్పదోషం కారణమని చెబుతారు. అందుకనే ఆ మాతను పూజిస్తే సంతానఫలం కలుగుతుంది.

బిల్వ పర్వతంపై ఆలయం

హరిద్వార్‌లోని బిల్వపర్వతంపై అమ్మవారి ఆలయం వుంది. ఆలయాన్ని సిద్ధపీఠంగా వ్యవహరిస్తారు. సమీపంలోనే మాయాదేవి ఆలయం, చండీదేవి ఆలయాలు వున్నాయి. మూడు ఆలయాలు శక్తిపీఠాలు కావడం విశేషం. పర్వతంపై వున్న అమ్మవారి సన్నిధికి చేరుకోవాలంటే మెట్ల మార్గం లేదా రోప్‌వే వుంది. రోప్‌వేలో వెళ్లే సమయంలో గంగానది పరివాహక సుందరదృశ్యం మనకు అలౌకిక దివ్యానుభూతిని మిగుల్చుతుంది.

సన్నిధానంలో మాత మానసదేవిని సందర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వున్న వృక్షానికి దారాలు కట్టి తమ కోరిక నెరవేర్చాలని వేడుకోవాలి.

అమ్మవారి అభీష్టంతో కోరికలు నెరవేరిన అనంతరం తిరిగి ఆలయాన్ని దర్శించుకోవాలి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## దళితుల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

నిర్మల్ : దళితుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిద్దముత్యం పేర్కొన్నారు. నిర్మల్‌లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగాపోయాయని ఆరోపించారు. ఎక్కడ చూసినా దాడులు జరుగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు.

మానకొండూరు నియోజక వర్గంలో దళిత బస్తీ కింద మూడెకరాల భూమి పంపిణీలో జరిగిన అన్యాయాన్ని తెలియజేసేం దుకు వెళ్లిన వారికి అక్కడ జరిగిన అవమానంతో ఇద్దరు దళిత యువకులు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. దళిత శాసనసభ్యులై ఉండి కూడా వారి పట్ల అలా వ్యవహరించడం అమానుషమని, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బండిశీల సాగర్, ఉపాధ్యక్షుడు కప్పకంటి మోహన్ పాల్గొన్నారు.

## కంకర పరిశ్రమను మూసివేయాలి

### గ్రామస్థుల ఆందోళన



ఆదిలాబాద్ : జైనథ్ మండలం జామిని గ్రామశివారులో ఏర్పాటుచేసిన కంకర తయారీ ప్యాక్టరీని మూసివేయాలని డిమాండ్ చేస్తూ పరిసర గ్రామాల ప్రజలు పాలనాప్రాంగణం ఎదుట ఆందోళన నిర్వహించారు. సంబంధిత పరిశ్రమ గుత్తేదారు కంకర కోసం పేలుళ్లు నిర్వహిస్తున్నారని, దానివల్ల తమ ఇళ్లు, భవనాలు పగుళ్లు తేలుతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా అనుమతి పొంది నిబంధనలకు విరుద్ధంగా పేలుళ్లు జరుపుతున్న గుత్తేదారుపై క్రిమినల్‌కేసు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు అఖిల భారత రైతు కూలీసంఘం అధ్యక్షుడు కినక సురేష్ మద్దతు తెలపగా..

జామిని, మారుగూడ, తోయుగూడ గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం సంయుక్తపాలనాధికారి కె.కృష్ణారెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు రాము, ఆశన్న, కృష్ణ, గంగు, రామకృష్ణ, వామన్ తదితరులు పాల్గొన్నారు.

### దళితులు, పేదలకు

## మూడెకరాల భూ పంపిణీ చేయాలి

బాగ్‌లింగంపల్లి : దళితులు, పేదలకు మూడెకరాల భూ పంపిణీ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నలమాస కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. భూ పంపిణీ చేయాలని కోరుతూ సెప్టెంబరు 5 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికను బాగ్‌లిగంపల్లిలోని టీపీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దళితుల భూపంపిణీ విధానం అస్తవ్యస్తంగా మారిందన్నారు. భూపంపిణీలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, ఇందులో తెరాస పాలకులు, శ్రేణులు కీలకపాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. మూడేళ్లలో దళితులకు 10 వేల ఎకరాల భూపంపిణీ చేస్తే 18 లక్షల ఎకరాలను ఎన్ని సంవత్సరాల్లో పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నినాదాలకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. ప్రజల ప్రాణాలు తీసేవిధంగా పథకాలను అమలు చేస్తున్నారని వాపోయారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కార్యాలయం ఎదుట అర్హులైన దళితులు తమకు భూమి దక్కలేదనే మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సమావేశంలో ప్రొ.అన్వర్‌అలీ, టీపీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రవిచంద్ర, మెంచు రమేష్, నేతలు రాజనర్సింహా, దేవేంద్ర, మహేష్‌చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రంగా నాచగిరి బృహత్ ప్రణాళిక



వర్గల్ : ప్రముఖ పుణ్యక్షేత్రం నాచారంగుట్ట క్షేత్రాన్ని సర్వహంగులతో వాస్తు ప్రకారం, శాస్త్రోక్తంగా తీర్చిదిద్దటానికి రూపొందిస్తున్న బృహత్ ప్రణాళిక (మాస్టర్‌ప్లాన్)ను సమగ్రంగా రూపొందిస్తామని గడా ప్రత్యేకాధికారి హను మంతరావు అన్నారు. నాచగిరి క్షేత్రంలోని ఛైర్మన్ కార్యాలయంలో క్షేత్రం బృహత్ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఇందులో దేవాదాయశాఖ అధికారులు, ఇంజినీర్లు, వాస్తుపండితులు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. ఇప్పటికే రూపొందించిన ప్రణాళికను పరిశీలించి సమీక్షించారు. అందులో పలు మార్పులు చేర్పులు సూచించారు. ముఖ్యంగా తూర్పు వైపు మాడ వీధికి మరింత స్థలం తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఆలయ కోనేరును ఎక్కడ నిర్మించాలనే విషయమై అధికారులు చర్చించారు. క్షేత్రానికి ఉన్న మొత్తం స్థలాన్ని సర్వే చేసి ఎక్కడెక్కడ కొండలు, చెట్లు వస్తున్నాయో సమగ్రంగా నివేదికను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరిపాలన భవనాన్ని పూర్వం నిర్వహించిన చోట కాకుండా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయం వెనుక వైపు ఏర్పాటు చేయాలని, అదే ప్రదేశంలో నీటిట్యాంకును నిర్మిం చాలని నిర్ణయించారు. ప్రస్తుత ప్రణాళికలో పోలీస్‌అవుట్‌పోస్టు ఆరోగ్య కేంద్రం, రిజర్వేషన్ కౌంటర్, క్యూ కాంప్లెక్స్‌లు కూడా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. క్షేత్రానికి వచ్చే భక్తులకు భారీ బస్టాండ్‌ను నిర్మించడానికి అవసరమైన స్థలం కోసం పరిశీలన చేశారు. ఆలయ కోనేరును ఎక్కడ నిర్మించాలనే విషయమై చర్చ జరిగింది. బస్ స్టాండ్ నిర్మాణం కోసం తితిదే కల్యాణ మండపంతోపాటు, వేలూరు శివారులోని నర్సింహస్వామి ఆలయం భూమిని పరిశీలించారు. అనంతరం అధికారుల బృందం క్షేత్రంలో పర్యటించి పలు నిర్మాణాలను పరిశీలించారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం తీసుకున్న నిర్ణయాలతో నూతన ప్రణా ళికను తయారు చేసిన తర్వాత ఈ నెల 12న ఉదయం మారోసారి సమావేశమై సమీక్షించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, యాదగిరిగుట్ట ఆలయ ఈవో గీత, అర్కిటెక్ట్ ఆనందసాయి, దేవాదాయశాఖ ఈఈ మల్లికార్జున్‌రెడ్డి, దేవాదాయశాఖ అర్కిటెక్ట్ నగేంద్రకుమార్, నాచగిరి ఈవో సుధాకర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొట్టాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి కృషి



వెల్దుర్తి: కల్లుగీత కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఛైర్మన్‌ను వెంటనే నియమించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించామని తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు బాలాగౌడ్ తెలిపారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గీత కార్మికులను కల్తీకల్లు పేరుతో వేధించడం, దాడులు చేయడం నిలిపివేయాలని, కార్మికులు ప్రమాదవశాత్తుగా మృతి చెందితే ప్రస్తుతం ఇస్తున్న బీమా డబ్బు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, ఈత మొక్కలు పెంచడానికి ప్రతి సమాఖ్యకు అయిదు ఎకరాల స్థలం ఇవ్వాలని కోరామన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు అంగడిపేట శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా బిఎన్ఐ చాప్టర్ వార్షికోత్సవం

హైదరాబాద్ : బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్(బిఎన్ఐ) క్యాపిటల్ హైదరాబాద్ చాప్టర్ ఐదో వార్షికోత్సవాన్ని బంజారా హిల్స్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో నిర్వహించారు. గాల ఈవెనింగ్ పేరుతో నిర్వహించిన ఈ వేడుకలలో సభ్యులకు విచిత్రమైన పోటీలు నిర్వహించి అందులో గెలిచినవారికి అవార్డులను అందించారు. మైకు పట్టుకున్న సమయంలో ఎవరి చేయి వణుకుతుందో వారికి మైకేల్ షేక్‌నెస్, సభ్యులలో ఆసక్తిని పెంచే కథలను అల్లిన వారికి బెస్ట్ బ్రీవర్, వ్యాపారంపై అందరికంటే ఎక్కువ అవగాహన కలిగినవారికి బిజినెస్ పీడియా పురస్కారాలను అందించారు. సమావేశానికి హాజరై ఇతరులు గుర్తించేలోపు అదృశ్యమయ్యేవారికి కబ్ ఆయా కబ్ గయా, కెమెరా ముందు ఫోజులిచ్చిన వారికి ఫిల్మీస్టార్-బార్న్ ఫర్ లెన్స్ పురస్కారాలను వినోదభరితంగా అందించారు. బిఎన్ఐ హైదరాబాద్ సీనియర్ డె%రక్టర్ సతీష్, బిఎన్ఐ క్యాపిటల్ అధ్యక్షులు ఎం.ఎస్.ధీరజ్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి, కోశాధికారి బెనిడిక్ట్ సీజర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం : సీపీఐ




కందనూలు : రాష్ట్రంలో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికి సీపీఐ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని, ప్రజావ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న తెరాస ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయడానికి కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఈర్ల నర్సింహ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహ అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈర్ల నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేవిషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. అదే విధంగా దేశంలో గత మూడేళ్లుగా పరిపాలన కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని దుయ్యబట్టారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలవలను కాలరాసి ప్రతిపక్ష సభ్యులను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. భారత రాజ్యాంగం, లౌకిక వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తుందని మండిపడ్డారు. నల్లధనం వెలికితీత, అవినీతి నిర్మూలన, ప్రతి పౌరుడి ఖాతాలో రూ.15 లక్షల జమ, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన తదితర అంశాలు ప్రకటనలకే పరిమిత మయ్యాయేగానీ ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలివేసి ప్రజలను మభ్యపెడుతూ రోజుకో కొత్త పల్లవిని ఎత్తుకుంటుందని, ఇందులో భాగంగానే రైతు సమన్వయ సమితుల ఏర్పాటు అన్నారు.

ప్రభుత్వం అఖిల పక్ష రైతులతో పారదర్శకంగా రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవులుగౌడ్, నాయకులు ఆనంద్, వెంకటయ్య, నర్సింహ్మ , శ్రీనువాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ వ్యూహాలతో ముందుకెళ్తున్నాం








హైదరాబాద్ : కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ఒక స్టార్టప్ కంపెనీలా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కే తారక రామారావు చెప్పారు. ఉన్నతమైన నిబద్ధత, పట్టుదలతో రాష్ట్రంలో పెట్టుబడులకోసం ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. తాము రూపొందించిన పారిశ్రామిక పాలసీ, ఇతర పాలసీలకు ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి, పెట్టుబడుల సేకరణవంటి బహుముఖ లక్ష్యాలతో ముందుకెళుతున్నామని వివరించారు. ముంబై పర్యటన సందర్భంగా మంత్రి రామ్ సోమవారం పలు కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. ఉదయం ఐసీఐసీఐ బ్యాంకు సీఈవో చందాకొచ్చర్‌తో మంత్రి సమావేశమయ్యారు. తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్, ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, డిజిటల్ ఇనిషియేటివ్స్‌పై ఆమెతో చర్చించారు.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న టీ ఫండ్‌లో భాగస్వాములు కావాలని కోరారు. తర్వాత మంత్రి పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. జేఎస్ డబ్ల్యూ గ్రూప్ సీఎండీ సజ్జన్ జిందాల్‌తో సమావేశమై.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ సమావేశం తర్వాత రామ్‌పై సజ్జన్ జిందాల్ ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ అభివృద్ధిపట్ల కేటీఆర్‌కు ఉన్న నిబద్ధత, ఆలోచనలు, ఇతర రాజకీయ నాయకులకూ ఉంటే.. దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని జిందాల్ ట్వీట్‌చేశారు. తర్వాత లూపిన్ ఇండియా ఎండీ నీలేశ్ గుప్తాతో సమావేశమైన మంత్రి.. రాష్ట్రంలోని ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. సాయంత్రం జరిగిన వార్షిక గ్లోబల్ పెట్టుబడిదారుల సమావేశంలో.. స్టార్టప్ స్టేట్‌గా మూడేండ్ల తెలంగాణ ప్రయాణం అనే అంశంపై కేటీఆర్ ప్రసంగించారు.

తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధిని ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు కావాల్సిన ప్రణాళికలు మంత్రి కేటీఆర్ వద్ద ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిపట్ల రామ్‌కు ఎంత అంకితభావం, చిత్తశుద్ధి ఉన్నాయో ప్రత్యక్షంగా చూశాక అద్భుతమనిపించింది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న తపనను కేటీఆర్‌లో గుర్తించగలిగాను. అదే తపన నన్ను కూడా ముందుకు నడిపిస్తుంది. ప్రతి రాజకీయ నాయకుడు రామ్ తరహాలో కృషిచేయాల్సిన అవసరం ఉంది. రామ్‌లాంటి వ్యక్తులు భారతదేశాన్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తారు.

రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్‌పటేల్‌ను మంత్రి రామ్ కోరారు. రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల సమస్యలపై, వాటి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా వివరిస్తూ రాసిన లేఖను పటేల్‌కు మంత్రి అందజేశారు. దాదాపు గంటసేపు జరిగిన ఈ సమావేశంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం ఆర్బీఐ నుంచి కావాల్సిన మద్దతు గురించి మంత్రి వివరించారు. దేశ ఆర్థికవ్యవస్థలో చిన్నతరహా పరిశ్రమల పారిశ్రామికోత్పత్తి 45% ఉందని, మొత్తం 40% ఎగుమతులు చిన్నతరహా పరిశ్రమల నుంచే వస్తున్నాయని కేటీఆర్ గుర్తుచేశారు.

చిన్నతరహా పరిశ్రమలతో లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, ఇలాంటి రంగానికి కేంద్ర బ్యాంకు సహకారం అవసరమని మంత్రి ఆయనకు వివరించారు. ప్రస్తుతం దేశంలోని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఆశించిన మేరకు చిన్నతరహా పరిశ్రమలకు సహకారాన్ని అందించడం లేదని, చాలా సందర్భాల్లో ఇవి చిన్నతరహా పరిశ్రమలను ఖాయిలా పరిశ్రమలుగా గుర్తించి వేలం వేస్తున్నాయని విచారం వ్యక్తంచేశారు. చిన్నతరహా పరిశ్రమలను నిరర్థక ఆస్తులు(ఎన్పీఏ)గా గుర్తించడంలో ఆర్బీఐ ఇచ్చిన టెక్నో వయబిలిటీ అధ్యయనం, కనీసం పదిహేడు నెలల గడువువంటి మార్గదర్శకాలను బ్యాంకులు చాలా సందర్భాల్లో ఉల్లంఘిస్తున్నాయని మంత్రి ఆర్బీఐ గవర్నర్ దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రభుత్వ బ్యాంకు అక్కడి చిన్నతరహా పరిశ్రమను ఎన్పీఏగా గుర్తించిన 15 రోజుల్లోనే వేలంవేసిన విషయాన్ని మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

చిన్నతరహా పరిశ్రమల బకాయిల విషయంలో నిర్ణయం తీసుకునేందుకు జిల్లాస్థాయిలో ఒక కమిటీని ఏర్పాటుచేయాలన్న ఆర్బీఐ మార్గదర్శకాలను చాలా బ్యాంకులు పట్టించుకోవడం లేదన్నారు. ఇదేవిధంగా, రాష్ట్రస్థాయి ఇంటర్ ఇన్‌స్టిట్యూషనల్ కమిటీని పునర్వ్యవస్థీకరించాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 69,120 గుర్తింపు పొందిన సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలుండగా, సుమారు 8,618 పరిశ్రమలను సిక్ యూనిట్లుగా గుర్తించినట్టు తెలిపారు. ఈ సమస్యను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ పేరిట ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందుకోసం సుమారు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటుచేసిందని వివరించారు. ఈ హెల్త్ క్లీనిక్‌లద్వారా చిన్న తరహా పరిశ్రమలకు ప్రభుత్వంలోని వివిధ శాఖల సహకారంతోపాటు, వివిధ ఆర్థిక సంస్థల నుంచి సహాయం అందేలా చూస్తున్నదని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యం గల తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్‌ను ప్రత్యేక ఆర్థిక సంస్థ (ఎన్బీఎఫ్‌సీ)గా గుర్తించేందుకు అవసరమైన సహాయ, సహకారాలను ఆర్బీఐ అందించాలని మంత్రి కేటీఆర్ కోరారు.

ఐడీబీఐ చైర్మన్ ఎంకే జైన్‌ను కలిసిన కేటీఆర్.. సిర్పూర్ పేపర్ మిల్లును తెరువడానికి ఉన్న అవకాశాలపై చర్చించారు. ఇదే అంశంపై ఐడీబీఐ అధికారుల బృందంతోకూడా మంత్రి విస్తృతస్థాయి చర్చలు జరిపారు.

## చిగుళ్ల జబ్బుతో బాధపడుతున్నారా?



మన దేశంలోని చాలామంది లో చిగుళ్ల జబ్బులతో బాధపడే వారు ఎక్కువ. ఈ చిగుళ్ల వ్యా ధులు ముదిరిపోయి, సమస్య పంటి ఎముక వరకూ వ్యాపిస్తే గానీ సాధారణంగా నొప్పి ఉండదు. అందుకే చిగుళ్ల వ్యాధులను గుర్తించడం అంత తేలిగ్గా సాధ్యంకాదు. అవగాహన కూడా తక్కువే. కొన్ని ప్రాథమిక లక్షణాలు ఉన్నప్పుడు చిగుళ్ల వ్యాధి ఉన్నట్లు గుర్తించి దాన్ని సరిచేసుకోవాలి. చిగు ళ్ల వ్యాధిలో రెండు దశలు ఉంటాయి అవి.

**జింజివైటిస్:**

ఈ దశలో చిగుళ్ల జబ్బు తీవ్రత అంతగా ఉండదు. చిగుళ్లు ఎర్రగా వాచి ఉంటాయి. ముట్టుకుంటే జివ్వుమంటాయి. బ్రష్ చేసు కున్నప్పుడు రక్తస్రావం కావచ్చు. అయితే మన దేశంలో సాధారణంగా ఏదో కారణంవల్లగానీ, బ్రష్ చేసుకునే సమయంలో ప్రతి ఐదుగురిల ముగ్గురికి రక్తస్రావం ఉంటుంది. పైగా జింజి వైటిస్‌ల నొప్పి ఉండదు. ఈ కారణాలవల్ల చాలా సందర్భాల్లో ఏళ్ల తరబడి ఈ వ్యాధిని గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. అందువల్ల సాధారణంగా దంతవైద్యులను కలిసినప్పుడు ఈ వ్యాధి బయటపడుతుంది.

**పెరియోడాంటైటిస్:**

ఈ దశలో ఇన్ఫెక్షన్ తీవ్రత ఎక్కువగా ఉండి చిగుళ్లలో పుండ్లు ఏర్పడటం, దంతాలు దూరంగా జరిగిపోవడం, దంతాల మధ్య సందులు పెరగడం జరుగుతాయి. దీంతో శాశ్వత దంతాలు వదులుకావడం, ఊడిపో వడం కూడా జరుగవచ్చు. దంతం ఎముక వరకు వ్యాధి పాకడం వల్ల జింజివైటిస్ అన్న చిన్న సమస్య పెరియోడాంటైటిస్ దశకు చేరుకుంటుంది. కొద్దిపాటి ముందుజాగ్రత్త లతో జింజివైటిస్ దశ, పెరియోడాంటైటిస్ దశలోకి మారకుండా నివారించవచ్చు.

**వ్యాధిని గుర్తించడం (డయాగ్నోజ్) ఇలా:**

**నోటి దుర్వాసన..**

నోటి దుర్వాసన సమస్యను వైద్య పరిభాషల హెలిటోసిస్ అంటారు. దాదాపు 80 శాతానికిపైగా చిగుళ్ల వ్యాధి వల్లనే నటి దుర్వాసన వస్తుంటుంది. కేవలం 20శాతం మందిలో మాత్రమే ఇది అసిడిటీ, సైనసైటిస్, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌వల్ల కావచ్చు. ఇది ఒక సాంఘిక సమస్య. సాధారణంగా దీనివల్ల కుటుంబ సభ్యులే ఎక్కువగా ఇబ్బందిపడ తారు. ఈ సమస్య కనిపించినప్పుడు చిగుళ్ల వ్యాధి ఉందేమనని అనుమానించి తప్పని సరిగా దంతవైద్యులను సంప్రదించాలి. పళ్లు వదులుకావడం అన్న బాహ్య లక్షణంతో, ఒక్కోసారి పళ్లు ఊడిపోవడంతో, ఎక్స్‌రే పరీక్షతో చిగుళ్లపై తీవ్రత ఏ మేరకు ఉందో గుర్తించవచ్చు.

**లక్షణాలు:**

సాధారణంగా చిగుళ్ల వ్యాధులను ఈ కింది లక్షణాలతో గుర్తించవచ్చు.

బ్రష్ చేసినప్పుడు, ఏదైనా గట్టి వస్తువును కొరికినప్పుడు చిగుళ్ల నంచి రక్తం కారడం. నోటిలో ఎక్కువగా లాలాజలం ఊరుతున్నట్లు అనిపించడం. చిగుళ్లు క్రమంగా తగ్గిపోతున్న ట్లుగా అనిపిస్తూ, అద్దంలో చూసుకున్నప్పుడు క్రమంగా దంతాలపై నుంచి చిగురు కిందికి దిగుతున్నట్లుగా అనిపిస్తుంది. చిగుళ్లపై బుడిపెల్లా వచ్చి, అక్కడ చీము పట్టడం. నోటి దుర్వాసన వస్తుండటం.

పళ్లమధ్య సందులు రావడం, దాంతో పంటి మధ్య దూరం పెరిగి తిన్న ఆహార పదార్థాలు అక్కడ ఇరుక్కుపోవడం, అందుకే తిన్న తర్వా తప్రతిసారీ పళ్ల మధ్య సందుల్లో ఆహార పదార్థాలు చేరుతున్నాయనే అంశాన్ని గుర్తిస్తే తప్పనిసరిగా దంతవైత్యులతో పరీక్షలు చేయించు కోవడం అవసరం.




# చురుకైన మెదడుకు మేత









మెదడుకు మేత అనగానే బ్రెయిన్‌ను చురుగ్గా ఉంచేందుకు గళ్ల నుడికట్లూ, ప్రహేళికలూ అని అనుకోకండి. ఇది నోటి ద్వారా తీసుకునే ఆహారమే. కాకపోతే ఏ ఆహారపదార్థాలు మెదడును మందకొడిగా లేకుండా చేస్తాయో, ఏవి చురుగ్గా ఆలోచించేలా చూస్తాయో, ఏవి ఒక వయసు దాటాక మనిషిలో పెరిగే మతిమరపు, మానసిక స్థితి లాంటి మెదడుకు సంబంధించిన రుగ్మతలను మరింత ఆలస్యం అయ్యేలా దూరంగా నెడతాయో ఆ ఆహారం అన్నమాట. ఆ ఆహారపదార్థాలను గురించి తెలుసుకుంటే ముందునుంచీ వాటిని తీసుకుంటూ వృద్ధాప్యంలో మెదడుకు వచ్చే అనేక సమస్యల నుంచి దాన్ని దూరంగా ఉంచవచ్చు. అటువంటి ఆహారాలు మెదడును చురుకుగా ఉంచే ఆహారాలు మెదడుకు మాత్రమే కాదు, మొత్తం శరీర ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతాయి. ఈ ఆహారాల్లో ఉండే కెమికల్స్ పిల్లల ఐక్యూను పెంచడంలో బాగా సహాయపడుతుంది. ఇటువంటి ఆహారాలు పిల్లల రెగ్యులర్ డైల్ చేర్చడం వల్ల వారి అన్నింట్లో ఫస్ట్ ఉంటారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో ఇటువంటి ఆహారాలు పిల్లలకు చాలా అవసరం. వారు మెంటలీ స్ట్రెగా ఫీలవ్వరు. కాబట్టి మెదడు మేత ఎంత అవసరమో అవగాహన కోసమే ఈ ఆర్టికల్... మీకు తెలుసా... మన మొత్తం శరీర బరువులో మెదడు బరువు కేవలం 2 శాతమే. కానీ గుండె నుంచి పంప్ అయిన రక్తంలో 15 శాతం దానికి విధిగా వెళ్లాల్సిందే! మనం పీల్చే ఆక్సిజన్‌లో 20 శాతం అది స్వీకరించాల్సిందే. అంతేకాదు... మనకోసం తయారయ్యే శక్తిలో ఐదోవంతు అది వినియోగించాల్సిందే. తాను సక్రమంగా పనిచేయాలంటే అవసరమైన భాగమది! పంపకాల్లో ఎక్కువమొత్తాన్ని సింహభాగం' అంటుంటారు కదా... అలాగే శరీరంలో ఏయే భాగాలు ఎంతెంత తీసుకుంటాయన్న ప్రాతిపదికన దీన్ని మేధభాగం'అనవచ్చు. ఆరోగ్యకరమైన వ్యక్తి మొత్తం బరువు 60 నుంచి 70 కిలోలు అనుకుంటే, అందులో మెదడు బరువు కేవలం 1400 గ్రాములు. అయినప్పటికీ, మెదడు ఇంత పెద్దమొత్తంలో ఆక్సిజన్, రక్తం, శక్తి ఎందుకు తీసుకుంటుంది? ఎందుకంటే... బరువు ప్రకారం చూస్తే ఇంత చిన్నదైనప్పటికీ, తాను నిర్వహించే విధుల ప్రకారం చూస్తే మాత్రం మన ప్రతి కదలికా, మన ప్రతి ఆలోచనా, మన ప్రతి పనీ లెక్కప్రకారం అన్నీ దానివే! అందుకే మన ఆహారంలో అంతటి భాగాన్ని అది డిమాండ్ చేస్తుంది. అలాంటి మెదడు చురుగ్గా ఉండటానికి, పదికాలాలపాటు హాయిగా పనిచేయడానికి, దీర్ఘకాలం పాటు దాని ఆరోగ్యం చక్కగా ఉంచడానికి తీసుకోవాల్సిన ఆహారపదార్థాలేమిటో తెలుసుకుందాం...

**వాల్స్ నట్స్**: వాల్ నట్స్ లోని ఫోలిఫినాల్స్ న్యూరాన్స్ మరియు బ్రెయిన్స్ మధ్య కమ్యూనికేషన్ అభివృద్ధి చేస్తుంది . ఒక గుప్పెడు వాల్ నట్స్ తినడం వల్ల, మీరు 19శాతం మెమరీని పవర్ ను మెరుగుపరచుకొనే అవకాశం ఉంది.

**కాఫీ:** కాఫీలోని కెఫిన్ మెదడు చురుగ్గా ఉండటానికి బూస్ట్ వంటిదని చెబుతుంటారు . కానీ కెఫిన్ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి ఒకటి, రెండు కప్పుల కాఫీ కంటే ఎక్కువ తీసుకోకుండా జాగ్రత్తపడండి.









**చేపలు:** చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. చేపలు మెదడును చురుకుగా ఉంచడంలో బాగా సహాయ పడుతాయి. వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల బ్రెయిన్ పవర్ అభివృద్ధి చెందుతుంది. **గ్రీన్ లీఫ్:** శరీరం మొత్తం మరియు మెదడుకు విస్తరించిన రక్తనాళాలకు అవసరం అయ్యే మెగ్నీషియం ఆకుకూరల్లో పుష్కలంగా ఉంటుంది. కాబట్టి బెయిన్ పవర్ కు గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ కూడా చాలా అవసరం. **ఆలివ్ ఆయిల్** : వెజిటేబుల్ ఆయిల్ నుండి ఆలివ్ ఆయిల్ కు ప్రాధాన్యత ఇవ్వండి. ఇందులో కీళ్ళు మరియు మెదడు కణాలకు ఇన్ఫ్లమేషన్ తగ్గించే ఫ్యాటీ యాసిడ్స్ మరియు ఫోలిఫినాయిల్స్ ను అధికంగా కలిగి ఉంటాయి. **ఫ్లాక్ సీడ్స్:** ఇవి చూడటానికి చాలా చిన్న సైజులో ఉండవచ్చు. కానీ ఈ చిన్న వాటిలోనే పుష్కలమైన ప్రోటీన్స్ మరియు ఫైబర్ కలిగి ఉంటుంది. ఈ విత్తనాలు బ్రెయిన్ పవర్ ను పెంచడానికి బాగా సహాయపడుతుంది. వీటిని పెరుగు లేదా సెలరల్స్ లో మిక్స్ చేసుకొని తినవచ్చు. **ముస్సేల్స్:** ఈ ఆహారంలో మెదడు కణాలు నిరోధించడానికి సహాయపడే విటమిన్ దీ12అత్యధిక స్థాయిలో ఉన్నాయి. వీటని నెలలు వారిగా తీసుకోవడం కూడా మీకు మేలు జరుగుతుంది. **చాక్లెట్:** మెదడుకు రక్త ప్రవాహం మెరుగుపరచడం కోసం మిల్క్ చాక్లెట్ కంటే, డార్క్ చాక్లెట్ ఎక్కువగా సహాయపడుతుంది. మెదడు చురుగ్గా పనిచేయాలంటే డార్క్ చాక్లెట్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. **పెరుగు:** చిక్కటి పెరుగులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది మెదడుకు సంబంధించి అన్నిపనులకు మరియు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి ఇది ఒక ఆరోగ్యకరమైన ఆహారం. **ఆస్పరాగస్:** డిప్రెషన్ తో ఎవరైతే బాధపడుతుంటారో, వారు తక్కువ ఫోల్లెట్ లెవల్స్ ను కలిగి ఉంటారు. కాబట్టి, ఆస్పరాగస్ తీసుకోవడం వల్ల ఇది మెదడుకు సంబందించిన డిప్రెషన్ మరియు ఇతర హానికరమైన సమస్యలను నివారించడంలో ఆస్పరాగస్ బాగా సహాయపడుతుంది.




సాధారణంగా చాలా మంది ముఖంలో మొటిమలతో ఇబ్బంది పడుతుంటా. మొటిమలు అన్ని వయస్సుల వారు ఎదుర్కొంటున్న సాధారణ చర్మ సమస్య. ముఖ్యంగా టీనేజర్స్ లోనూ మరయు పెద్దవాళ్ళలో ఎక్కువగా కనబడే చర్మ సమస్య. ఈ మొటిమలు సాధారణంగా వాతావరణ కాలుష్యం వల్ల చర్మ మీద దుమ్ము, ధూళి చేరడం, జిడ్డు చర్మం, బ్లాక్ హెడ్స్ మరియు వైట్ హెడ్స్ వల్ల కూడా మొటిమలకు రావడానికి కారణం అవుతుంది. ముఖం మీద కానీ, లేదా శరీరంలో ఏ ఇతర భాగాల్లో ఎరుపు రంగు మచ్చలు ఏర్పడటానికి వివిధ కారణాలు ఉండవచ్చు. ఉదాహరణకు సెబాసియస్ గ్లాండ్స్(నూనె గ్రంథులు)ఎక్కువగా ఉండటం చేత కూడా చర్మ మీద మొటిమలు ఏర్పడటానికి కారణం అవుతాయి. ఇంకా హార్మోనుల అసమతుల్యత మరియు అనారోగ్యకరమైన ఆహారం, దుమ్ము మరియు సూర్యరశ్మి వంటి ఇతర సాధారణ కారణాలు కూడా మొటిమలు ఏర్పడటానికి కారణం కావచ్చు. మొటిమల నివారణకు మన ఇంటి ఔషధాలు..!1/11 నిమ్మరసం: మొటిమల నివారణకు సిట్రస్ పండ్లు బాగా సహాయపడుతాయి. నిమ్మరసాన్ని కానీ లేదా తాజా నిమ్మ చెక్కతో కానీ మొటిమలున్న ప్రదేశంలో మసాజ్ చేయడం వల్ల అద్భుతమైన ఫలితాన్నిస్తుంది. అంతే కాదు మీరు రెగ్యులర్ గా ఉపయోగించే ఫేస్ ప్యాక్స్ లో నిమ్మరసాన్ని కూడా కలిపి ఉపయోగించుకోవచ్చు. మొటిమల నివారణకు చాలా చికిత్సా పద్ధతులున్నాయి. అయితే మొటిమలు నయం కావడానికి కొంత సమయం పడుతుంది. చాలా వరకూ మొటిమల నివారణలో చికిత్స పద్ధతుల్లో రసాయనాలు అధికంగా వాడం వల్ల ఒక సమస్యకు మరో సమస్య తోడవుతుంది. కాబట్టి రసాయ క్రీములు వాడటం కంటే కొన్ని ఇంటి చిట్కాలను పాటించి చర్మ సమస్యలను దూరం చేసుకోవచ్చు. అవి ఖచ్చితంగా మీ వంటగదిలోనే సులభంగా దొరికేటటువంటి వస్తువులతోనే మొటిమలు నయం చేసుకోవచ్చు. ఉదాహరణకు ఆలివ్ ఆయిల్, లవంగాలు లేదా తేనె వంటివి ప్రతి ఇంట్లోను నిల్వ ఉంటాయి. కాబట్టి మీరు సహజ పద్ధతుల ద్వారా మొటిమలు నివారించుకోవాలంటే ఇంటువంటి కొన్ని వంటింటి వస్తువులను ఉపయోగించండి. మొటిమల నివారణలో ఉపయోగపడే కొన్ని వంటగది వస్తువులు...

**నిమ్మరసం:** మొటిమల నివారణకు సిట్రస్ పండ్లు బాగా సహాయపడుతాయి. నిమ్మరసాన్ని కానీ లేదా తాజా నిమ్మ చెక్కతో కానీ మొటిమలున్న ప్రదేశంలో మసాజ్ చేయడం వల్ల అద్భుతమైన ఫలితాన్నిస్తుంది. అంతే కాదు మీరు రెగ్యులర్ గా ఉపయోగించే ఫేస్ ప్యాక్స్ లో నిమ్మరసాన్ని కూడా కలిపి ఉపయోగించుకోవచ్చు.

**తేనె:** చర్మ సంరక్షణలో మనం తరచూ తేనెను ఉపయోగిస్తుంటాం. చర్మం నునుపుగా, సున్నితంగా, బ్రైట్ గా మారడానికి మాయిశ్చరైజింగ్ గా ఉపయోగిస్తుంటాం. తేనెలో యాంటీయాక్సిడెంట్స్ కలిగి ఉండటం వల్ల చర్మాన్ని శుభ్రం చేసి మొటిమలను నివారిస్తుంది.

**ఓట్ మీల్:** మొటిమలు, మచ్చల నివారణకు వంటగది వస్తువులు బాగా సహాయపడుతాయి. ఓట్ మీల్ చర్మం పెలుసుబారకుండా చేస్తుంది. డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగిస్తుంది. ముఖ్యంగా మొటిమలతో వచ్చిన మచ్చలు తగ్గిస్తుంది. కాబట్టి, ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసే ముందు ఓట్ మీల్ ను పాలతో కలిపి పేస్ట్ లా చేసి ముఖానికి పట్టించాలి.

**బేకింగ్ సోడా:** ఇది మరో వంటగది వస్తువు. ఇది నేచురల్ క్లీనర్ గా పనిచేస్తుంది. బేకింగ్ సోడా తో మొటిమల మీద మసాజ్ చేయడం వల్ల మంచి ఫలితాన్నిస్తుంది. ఇది మొటిమలను నివారించడమే కాకుండా ముడతలను తొలగిస్తుంది.

**టమోటో:** టమోటోలో విటమిన్ ఎ మిరయు సిట్రిక్ యాసిడ్ అధికంగా ఉండటం వల్ల సెరమ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. సీరం అధికంగా ఉత్పత్తి కావడం వల్ల కూడా మొటిమలు ఏర్పడటానికి కారణం అవుతుంది. కాబట్టి, ఈ వంటింటి వస్తువు టమోటోతో ముఖాన్ని మసాజ్ చేయండి.

**అలోవెరా:** ఇది వంటింటి వస్తువు కాదు. అయినప్పటికీ దీన్ని సాధారణంగా మన ఇల్లలో పెంచుకుంటుంటాం. కాబట్టి దీన్ని ఉపయోగించి మొటిమలను నయం చేసుకోవచ్చు. అలోవెరా జెల్ ల్లో యాంటీఇన్ఫ్లమేటర్ గుణాలు మెండుగా ఉండటం వల్ల మొటిమల నివారణకు బాగా సహాయపడుతుంది.

**పెరుగు:** ఈ డైరీ ప్రొడక్ట్ మరొక వంటగది వస్తువు. ఇది ప్రభావంతంగా పనిచేసి, మొటిమలను నివారిస్తుంది. కాబట్టి మీరు రెగ్యులర్ గా వేసుకొనే ఏదైనా ఫేస్ ప్యాక్ లోనైనా సరి పెరుగును మిక్స్ చేసి ముఖానికి పట్టించి ముఖానికి పట్టించాలి. అలాగే కొద్దిగా తేనె, పెరుగు, నిమ్మరసం, సాండిల్ వుడ్ పౌర్ అన్నింటిని మిక్స్ చేసి ఫేస్ ప్యాక్ వేసుకొంటే మొటిమలు నయం అవుతుంది. **ఇంగువ:** సాదారణంగా దీన్ని హింగ్ అని పిలుస్తారు. ఇంగువను నీటిలో కలిపి మొటిమలు మీద మసాజ్ చేయడం వల్ల మొటిమలు బ్రేక్ అవుట్ అవుతాయి. ఈ పేస్ట్ మొటిమల మచ్చలను కూడా తగ్గిస్తుంది.

## సీఓపిడి తో జాగ్రత

మనం ప్రతి రోజు తినే ఆహారం, తాగేనీరు కాదు పీల్చే గాలి కూడా పరిశ్రుభంగా ఉండాలి. లేకపోతే ఊపిరితిత్తులు దెబ్బతిని అది క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మోనరి డిసీజ్(సీఓపిడి), ఆస్థమా, అలర్జీ, బ్రారైకైటిస్ వంటి వ్యాధులకు దారితీయవచ్చు. సీఓపిడి ఇది హఠాత్తుగా వచ్చేది కాదు. కొన్ని ఏళ్ళపాటు చాపకింద నీరులా వ్యాధి కొనసాగుతూ ఒక స్థాయికి వచ్చే సరికి మనిషిని కంగదీస్తుంది.

సఓపిడి బాధితుల్లో 70శాతం మంది సిగరెట్లు తాగేవారే కావడం గమనార్హం. ఇతరు లు వదిలే సిగరెట్ పొగవల్ల సీఓపిడి 130శాతం పెరుగుతోందని తేలింది. క్యాబేజీ, గోబిపువ్వు, బ్రకోలీ వంటి కూర గాయల్లో ఐసోదియోనయనేట్లు అధికంగా ఉంటారు. ఇవి పొగవల్ల ఊపిరితిత్తులు దెబ్బతినకుండా అడ్డుకుంటారు

అప్పుడు చేయడానికి యేమి ఉండదు. దీనికి ప్రధాన కారణం ధూమపానమే. సిగరెట్ తాగినా, చుట్టతాగినా, బీడీలు ఇవన్నీ సీఓపిడి వ్యాధిని కలిగించేవే. ఇది పురుషుల్లోనే కాదు స్త్రీలలో కూడా కనిపిస్తుంది. స్త్రీలలో పంజాబ్, కాశ్మీర్ వంటి చలి ప్రదేశాలలో కనిపిస్తోంది. ఆస్తమా కూడా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధే కాని ఇది ఆయా సీజన్లలో వస్తుంది, పోతుంది. సీఓపిడి అలా కాదు వచ్చిందంటే పోదు. పైగా క్రమేపి ముదురుతూ ఉంటుంది. దీని వల్ల ఆయాసంతో పాటు జ్వరం, కళ్ళి సమస్యలు ఉంటాయి. కొందరు ఎంత తిన్నా బరువు తగ్గుతుంటారు.

**లక్షణాలు.....** సీఓపిడి లక్షణాలు మొదట ఎక్కువగా దగ్గుతూ ఉండటం, ఒక్కోసారి దగ్గులో శ్లేష్మం కూడా రావచ్చు. కాస్త గట్టిగా పనిచేస్తే, త్వరగా నడిస్తే తగ్గినట్లు అనిపించవచ్చు.

ఇంకాస్త ముందిరితే శారీరక పనుల్లో కష్టం అనిపించడం, జలుబు, ఛాతి ఇన్‌ఫెక్షన్‌ల నుంచి ఆలస్యంగా కోలుకోవడం, విపరీతమైనప్పుడు మెట్లు ఎక్కలేని పరిస్థితి, గదిలో ఓ మూల నుంచి మరో మూలకు నడవలేని పరిస్థితి, చివరకు విశ్రాంతి తీసుకున్నా అలసిపోతుంటారు.

**కారణాలు.....** ఈ వ్యాధి ఎక్కువగా ధూమపానం చేసే వారిలో ఎక్కువ. పరోక్ష ధూమపానం వల్ల క్రానిక్ బ్రాంకైటిస్ లక్షణాలు కనిపిస్తాయి. వాతావరణ కాలుష్యం, వత్తులు (వడ్రంగులు, మైనింగ్‌లో పనిచేసేవారు, రోడ్లు శుభ్రంచేసేవారిలో) గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిలు వాడే స్త్రీలు, నగరాల్లో వాహనాల నుంచి వెలువడే కాలుష్యకారకాలు పీల్చడం కూడా రిస్కే. వీటితో పాటు కొంతమందిలో వంశపారంపర్యంగా కూడా సీఓపిడి రావచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు......**

తేమకు దూరంగా ఉండటం. గ్యాస్ లీక్‌కావడం, కట్టెల పొయ్యి, మాడిపోయిన వేపుళ్ళ వంటివి ఇంట్లోని గాలిని కలుషితం చేస్తాయి. వీటి వల్ల సీఓపిడి వచ్చే అవకాశాలు మూడు రెట్లు ఎక్కువ. సీఓపిడి బాదితుల్లో 70శాతం

- తరువాయి రేపటి సంచికలో...

# చిత్రభాను

## ఆ హీరోయిన్‌కు లీగల్ చర్యలు!



ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ ఇటీవల ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.... నటుడు ఆదిత్య పంచోలి మీద సంచలన కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. నటిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కొత్తలో మైనర్ గా ఉన్న తనను అతడు తీవ్రంగా హింసించాడని, రక్తం వచ్చేలా కొట్టాడని ఆరోపించారు. కంగనా రనౌత్ వ్యాఖ్యలపై ఆదిత్య పంచోలి తీవ్రంగా ఫైర్ అయ్యారు. కంగనాకు పిచ్చి పట్టిందని, అందుకే అలా మాట్లాడుతోందని మండి పడ్డారు. కంగన విషయాన్ని ఊరికే వదిలి పెట్టను, ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను అని ఆదిత్య పంచోలి తెలిపారు. ఇండస్ట్రీలో నేను ఎన్నో ఏళ్లుగా ఉన్నాను, నా గురించి ఒక వ్యక్తి ఇంత దారుణంగా, క్రూరంగా మాట్లాడటం ఇదే తొలిసారి. ఆమె ఇంటర్వ్యూ చూస్తే పిచ్చిది మాట్లాడినట్లే ఉంది. అయినా బురదలో రాళ్లు వేస్తే మన దుస్తులకే మరకలు అంటుతాయి అని కంగనాను ఉద్దేశించి ఆదిత్య పంచోలి కామెంట్ చేశారు. 'ఆదిత్య పంచోలి నా తండ్రి వయసు వ్యక్తి. ఆయన కూతురు కంటే చిన్నదాన్ని. నాకు 17 ఏళ్ల వయసు ఉన్నప్పుడు ఇండస్ట్రీలోకి వచ్చాను. అతడితో కలిసి పని చేస్తున్న సమయంలో తీవ్రంగా హింసించేవాడు, నన్ను ఓసారి తలపై రక్తం వచ్చేలా కొట్టాడు... అని కంగనా రనౌత్ వెల్లడించింది. 'ది టౌన్ హాల్ విత్ బర్కా దత్' అనే కార్యక్రమంలో పాల్గొన్న కంగనా ఆదిత్య పంచోలీ మీద ఈ కామెంట్స్ చేసింది. ఆదిత్య పంచోలి తనను తీవ్రంగా హింసిస్తుండటంతో ఆయన భార్య జరీనా వాహబ్‌ను ఆశ్రయించాను. కానీ ఆమె నుండి సహాయం అందలేదు. ఆదిత్య ఇంటికి రావడంలేదు. అతడు రాక పోవడంతో తాను చాలా హాయిగా ఉన్నట్లు ఆమె తనతో చెప్పిందని కంగనా వెల్లడించారు. ఆదిత్య పంచోలి గురించి పోలీసులకు కంప్లైంట్ చేద్దామనుకున్నాను. పోలీస్ స్టేషన్ వరకు విషయం వెలితే విషయం తమ ఇంటికి చేరుతుందని.... అలా జరిగితే వారు మళ్లీ నన్ను ఇంటికి తీసుకెళతారు అని భయపడ్డట్లు కంగనా తెలిపారు.

## 'ఇంద్రసేన' ఫస్ట్ లుక్ ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి

'బిచ్చగాడు' స్టార్ విజయ్ ఆంటోని నటించిన తమిళ చిత్రం తెలుగులో 'ఇంద్రసేన'గా రాబోతోంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం హైదరాబాద్‌లో జరిగింది. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఫస్ట్ లుక్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ... తనకు ఎంతో ఆప్తురాలైన రాధిక నిర్మిస్తున్న సినిమా అని, ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సంగీత దర్శకుడైన విజయ్ ఆంటోని నటుడిగా ఇప్పటికే తన సత్తా నిరూపించుకున్నాడు, ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తూ తాను మల్టీ టాలెంట్ అని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అతడి ప్రయత్నం సక్సెస్ కావాలన్నారు. తమిళంలో 'అన్నాదురై' పేరుతో తెరకెక్కుతున్న చిత్రాన్ని తెలుగులో 'ఇంద్రసేన'గా రిలీజ్ చేయనున్నారు. ఈచిత్రాన్ని రాధిక శరత్ కుమార్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా శ్రీనివాసన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. చిరంజీవి, రాధిక కలిసి గతంలో ఎన్నో చిత్రాల్లో కలిసి నటించారు. ఇద్దరి మధ్య వ్యక్తిగతంగా కూడా మంచి స్నేహం ఉంది. చిరంజీవి కుటుంబంతో రాధికకు విడదీయరాని అనుబంధం ఉంది. ఈ చిత్రంలో విజయ్ ఆంటోనీ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. ఒక పాత్రలో తాగుబోతుగా, మరో పాత్రలో టీచర్ గా విజయ్ ఆంటోనీ కనిపించబోతున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్టు ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ సినిమాకు ఎడిటింగ్ కూడా విజయ్ ఆంటోనీ చేస్తుండటం విశేషం. మ్యూజిక్ డైరెక్టర్ గా కెరీర్ మొదలు పెట్టి, తర్వాత హీరో, నిర్మాతగా తన సత్తా నిరూపించుకున్న విజయ్ ఆంటోనీ, ఇపుడు ఎడిటింగ్ లాంటివి చేస్తూ తాను మల్టీ టాలెంట్ అని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నాడు.



## ఆయన నాకు మంచి స్నేహితుడు



గుర్మీత్ బాబా కేవలం ఆధ్యాత్మిక రంగంలోనే కాదు సినీ ఇండస్ట్రీలో కూడా అడుగు పెట్టిన సంగతి తెలిసిందే కదా. అయితే పాపం ఇప్పుడు 20 సంవత్సరాల జైలు శిక్ష పడిన డేరా బాబా రామ్‌రహీం ఇకపై సినిమాలు తీయలేడు. సినీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(సింటా) బాబా వర్క్‌పర్మిట్‌ను రద్దు చేసింది. ఇంతేకాదు ఇండియన్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ డైరెక్టర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టిడిఎ) రామ్ రహీంతో పాటు అతని కూతురుగా చెప్పుకుంటున్న హనీప్రీత్ సభ్యత్వాన్ని కూడా రద్దు చేసింది. ఈ మధ్య ఎన్నో వివాదాలకు కేంద్ర బింధువైన గుర్మీత్ రామ్ రహీం సింగ్ రేప్ కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హర్యానా, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో ఎన్నో అల్లర్లు చెలరేగాయి. ఒకదశలో గుర్మీత్ కి శిక్ష పడుతుందన్న విషయం తెలిసి చెలరేగిన అల్లర్లలో 31 మంది ప్రాణాలు విడిచారు..చాలా వరకు ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లింది. మొత్తానికి రేప్ కేసులో గుర్మీత్ రామ్ రహీం సింగ్ రేప్ కేసులో 20 సంవత్సరాల శిక్ష పడి ప్రస్తుతం ఈ బాబా జైలు జీవితం అనుభవిస్తున్నాడు. అయితే కొంతకాలం కిదటి వరకూ రామ్ రహీంకు బాలీవుడ్‌లో మంచి పేరుంది. రామ్‌రహీంకు చెందిన ఒక సినిమా సక్సెస్ పార్టీలో బాలీవుడ్ నటి రాఖీ సావంత్ వేదికపై హంగామా చేసింది. రామ్‌రహీం దగ్గరకు వెళ్ళి అతనితో పాటు సెల్ఫీ తీసుకుంది. బాబాకు శిక్ష పడిన తరువాత రాఖీసావంత్.. తనకు బాబా రామ్‌రహీం మంచి స్నేహితుడని పేర్కొంది. గణేశ్ మహరాజ్.. రామ్ రహీంకు విముక్తి కల్పిస్తే తనకు మంచి సినిమా ఛాన్స్ దక్కుతుందని చెప్పింది. బాలీవుడ్ సినీ ప్రముఖులు శేఖర్ సుమన్, రుతిక్ రోషన్, శిల్పాశెట్టి, అనిల్ కపూర్, జాన్ అబ్రహం తదితరులతో రామ్ రహీం ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి. అలాగే సల్మాన్‌ఖాన్ సోదరుడు సోహెల్‌ఖాన్ కూడా రామ్‌రహీం పక్కన ఉన్న ఫొటో సోషల్ మీడియాలో దర్శనమిస్తోంది.

## అర్జున్ రెడ్డికి నేషనల్ ఫీవర్..



అర్జున్ రెడ్డి సినిమాతో.. విజయ్ దేవరకొండ సృష్టించిన సునామీ ఎఫెక్ట్.. బాలీవుడ్ కూ పాకినట్టుంది. ఈ సినిమాను చేసేందుకు బాలీవుడ్ స్టార్ రణ్ వీర్ సింగ్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నాడట. త్వరలోనే స్పెషల్ షో వేసుకుని మరీ సినిమాను చూడాలని రణ్ వీర్ ట్రై చేస్తున్నాడట. త్వరలోనే సినిమాపై కమిట్ మెంట్ తీసుకోనున్నాడనీ.. అందుకు అవసరమైన గ్రౌండ్ వర్క్ వేగంగా జరుగుతోందని తెలుస్తోంది. అర్జున్ రెడ్డి సినిమా ఇంతలా.. దేశం దృష్టిని ఆకర్షించడానికి సినిమా వసూళ్లు కూడా కారణమవుతున్నాయి. అనామక సినిమాగా వచ్చినా.. ట్రైలర్, టీజర్ విడుదల కాగానే సినిమాలో ఏదో ఉంది అన్న భావన కలిగించడంలో యూనిట్ సక్సెస్ అయ్యింది. ఆ తర్వాత సినిమా ప్రీమియర్ షో పడగానే.. అర్జున్ రెడ్డి మాసివ్ బ్లాక్ బస్టర్ అన్న టాక్.. టాలీవుడ్ అంతటా పాకింది. సినిమా అదుతేమని తెలియడంతో.. మిగతా భాషల్లోని బడా హీరోలు.. అర్జున్ రెడ్డిపై ఆసక్తి చూపించడం మొదలు పెట్టారు. చిన్న సినిమాగా వచ్చి.. వారంలోనే.. 31 కోట్ల భారీ మొత్తం వసూలు చేయడంతో.. అర్జున్ రెడ్డి.. టాక్ ఆఫ్ ద నేషన్ అవుతున్నాడు. అర్జున్ రెడ్డి చూసి ఫిదా అవుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతూ పోతోంది. మూవీ విడుదలైన తెల్లారే రామ్ గోపాల్ వర్మ.. సినిమాను తన ట్వీట్లతో ఆకాశానికెత్తేశాడు. రియల్ పవర్ స్టార్ అని విజయ్ దేవరకొండకు బిరుదు ఇవ్వాలని ఇండస్ట్రీకి సూచించాడు. తర్వాత.. ఎస్ఎస్ రాజమౌళి కూడా.. సినిమా యూనిట్ ను అభినందించాడు.

సూపర్ స్టార్ మహేష్ బాబు, మాయలేడి సమంత కూడా.. అర్జున్ రెడ్డి అదుర్స్ అంటూ స్టేట్ మెంట్లు ఇచ్చేశారు. దీంతో.. మూవీపై హైప్ మరింతగా పెరుగుతూ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఇంత గ్రాండ్ సక్సెస్ అయిన అర్జున్ రెడ్డి సినిమాను.. రణ్ వీర్ హీరోగా హిందీలో రీమేక్ చేసే ప్రయత్నాలు మాత్రమే కాదు. తమిళ్ లో ధనుష్ హీరోగా సినిమా రీమేక్ అయ్యే చాన్సెస్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. వీఐపీ 2 సినిమాతో చేతులు కాల్చుకున్న ధనుష్.. అర్జున్ రెడ్డిగా తమిళ్ లో హిట్ కొడదామన్న ప్రయత్నాల్లో ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి.

## శ్రియ..! ఇదేలా సాధ్యం??



శ్రియ కెరీర్ చివరకు వచ్చేసిందీ అనుకోవటం మొదలయ్యి దాదాపు ఆరేళ్ళయ్యింది. తెరకి దూరమయ్యిందీ, అవకాశాల్లేవూ అనుకుంటూనే తాను పెద్ద అవకాశాలను అందుకుంటూనే ఉంది. అదీ చిన్నాచితకా ఆఫర్లు కాదు బాలయ్య లాంటి దిగ్గజాల సరసన... ఇప్పటిదాకా శ్రియ ఇండస్ట్రీ లో నిలబడే ఉంది. పులి సినిమాలో ఐటం సాంగ్ చేసినప్పటి నుంచీ పైసా వసూల్ వరకూ చాలామంది హీరోయిన్ల కెరీర్లే ముగిసి పోయాయి కానీ శ్రియ మాత్రం తన జర్నీ తాను కొనసాగిస్తూనే ఉంది... ఈ ఏడాది ఇప్పటికే గౌతమి పుత్ర శాతకరి?.. పైసా వసూల్ చిత్రాలలో హీరోయిన్ గా కనిపించిన శ్రియ.. నక్షత్రం మూవీలో ఐటెమ్ సాంగ్ లో కూడా నర్తించింది. ఇప్పుడు కుర్ర హీరోలతో కూడా కలిసి సినిమా చేసేస్తోంది. వీర భోగ వసంత రాయలు అనే టైటిల్ పై రూపొందుతున్న మూవీలో నారా రోహిత్.. సుధీర్ బాబు నటిస్తుండగా.. మరో కీలక పాత్రలో శ్రియ కనిపించనుంది. అయితే.. స్టోరీ ప్రకారం అసలు ఈ మూవీలో హీరో.. హీరోయిన్.. ఇలాంటి వేరియేషన్స్ ఉండవని అంటున్నారు మేకర్స్. సినిమాలో ఉండే ప్రతీ నటుల చుట్టూ అల్లుకున్న ప్లాంట్ హైలైట్ గా నిలవడనుండగా.. శ్రియ పాత్ర ఇందులో కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. ఓ ఎయిర్ హొస్టెస్ రోల్ లో శ్రియా శరణ్ కనిపించనుంది. మూవీకి బేస్ గా నిలిచే ప్రధానమైన రోల్ ఇదే కావడంతోనే సీనియర్ యాక్ట్రెస్ ను తీసుకున్నారట. ఈ పాత్రలో నటించేందుకు.. ఎయిర్ హొస్టెస్ గా పర్ఫెక్ట్ లుక్ చూపించేందుకు.. శ్రియ చాలానే కష్టపడిందని.. స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకుందని అంటున్నారు. కొత్త దర్శకుడు ఇంద్రసేన.. ఈ చిత్రంతో పరిచయం అవుతున్నాడు. సొసైటీలో అంతర్లీనంగా ఉండే చెడునే ఈ మూవీలో చూపించబోతున్నారని టాక్.

# భూ పంపిణీలో అర్హులకు అన్యాయం

- అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నిరసనలు
- జిల్లా పార్టీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం



కరీంనగర్: దళితులకు భూ పంపిణీ విషయంలో జరిగిన అవకతవకలపై సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీ వేసి ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బెజ్జంకి మండలం గూడెంలో జరిగిన భూ పంపిణీ వ్యవహారంలో అర్హులకు అన్యాయం జరిగింది. జాబితాలో ఆరు ఎకరాల భూమి ఉన్న వారికి చోటు కల్పించారు. మూడు ఎకరాలు ఉన్నవారు అర్హులే కాదు. 18 మందికి అసలే స్థలం లేకపోగా వీరికి భూమి ఇవ్వలేదు. వీఆర్వో బాధ్యుడు కాదని, తహసీల్దార్, ఆర్‌డీఓ, సంయుక్త పాలనాధికారి, జిల్లా కలెక్టర్‌కు తెలియకుండా ఉత్తర్వులు జారీ చేశారా? కలెక్టర్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

# వరల్డ్ సూపర్ సిరీస్‌పై సైనా దృష్టి



బెంగళూరు: మూడేళ్ల సుదీర్ఘ విరామం తరువాత గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ చేరిన భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్.. ఇప్పుడు వరల్డ్ సూపర్ సిరీస్ ఫైనల్స్ పై దృష్టి సారించారు. గతేడాది ఈ టోర్నీకి క్వాలిఫై కాలేకపోయిన సైనా..

ఈసారి మాత్రం కచ్చితంగా అర్హత సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 'నేను గతం గురించి మాట్లాడదలుచు కోలేదు. ప్రస్తుతం గోపీచంద్ అకాడమీలో నా శిక్షణపైన మాత్రమే దృష్టి పెట్టా. రాబోవు టోర్నీల్లో సత్తా చాటుకుని ర్యాంకును మెరుగుపరుచుకోవడమే నా ముందున్న లక్ష్యం. నా శక్తి వంచన లేకుండా శిక్షణ తీసుకుని రాటుదేలతాననే నమ్ముతున్నా. ఈ సీజన్ ముగింపు బ్యాడ్మింటన్ టోర్నీ వరల్డ్ సూపర్ సిరీస్ ఫైనల్స్ కు అర్హత సాధించడం కోసం తీవ్రంగా శ్రమిస్తా' అని సైనా పేర్కొన్నారు.

గతేడాది తొమ్మిదో స్థానంలో నిలవడంతో దుబాయ్ వరల్డ్ సూపర్ సిరీస్ ఫైనల్స్ కు సైనా అర్హత సాధించలేకపోయారు. కాగా, అదే సమయంలో ఎనిమిదో స్థానంలో నిలిచిన పీవీ సింధు క్వాలిఫై అయ్యారు. ప్రస్తుతం కాలి నొప్పితో బాధపడుతున్న సైనా.. సెప్టెంబర్ ఏడవ తేదీ నుంచి హైదరాబాద్ లో పూర్తిస్థాయి శిక్షణకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు.

# లాలూ కూతురు ఫామ్‌హౌస్ జప్తు



న్యూఢిల్లీ: రాష్ట్రీయ జనతాదళ్ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పట్టు బిగిస్తోంది. ఢిల్లీలోని బిజ్వాసన్ ఏరియాలో ఉన్న లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి ఫామ్‌హౌస్‌ను ఈడీ మంగళవారం జప్తు చేసింది. మీసాభారతి, ఆమె భర్త శైలేష్ కుమార్‌కు చెందిన ఈ ఫామ్‌హౌస్‌ను సీజ్ చేసినట్టు ఈడీ అధికారి ఒకరు ధ్రువీకరించారు. భారతి, ఆమె భర్త డొల్ల కంపెనీల ద్వారా ఈ ఫామ్‌హౌస్‌ను కొనుగోలు చేసినట్టు పేరు వెల్లడించేందుకు నిరాకరించిన ఆ అధికారి తెలిపారు. లాలూ, ఆయన కుటుంబ సభ్యులపై ఉన్న బినామీ ప్రాపర్టీ కేసులపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ముఖ్యంగా ఢిల్లీ, పాట్నాలో అత్యంత ఖరీదైన ఆస్తులను కొనుగోలు చేసేందుకు ఏ విధంగా డొల్ల కంపెనీలను ఉపయోగించుకున్నారనే దానిపై ఈడీ దర్యాప్తు సాగిస్తోంది. ఇందుకు సంబంధించి గత జూలైలో చార్టెడ్ అకౌంటెంట్ రాజేష్ అగర్వాల్, బిజినెస్‌మన్ బ్రదర్స్ సురేంద్ర జైన్, వీరేంద్ర జైన్ సహా సుమారు 35 మందిపై ఈడీ ఛార్జిషీటు దాఖలు చేసింది. భారతి భర్తకు చెందిన మిషైల్ ప్యాకర్స్ అండ్ ప్రింటర్స్ లిమిటెడ్‌కు కొన్ని లావాదేవీలకు సంబంధించి అగర్వాల్ సహకరించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సీబీఐ సైతం గతంలో లాలూ, ఆయన కుటుంబ సభ్యులకు సంబంధించిన నివాసాలపై దాడులు జరిపింది. మీసాభారతి, ఆమె భర్తకు సంబంధించిన మూడు ప్రాంతాలపై ఈడీ సోదాలు సాగించింది. ఆ దాడుల్లో పలు అనుమానాస్పద డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను ఈడీ స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లపై భారతి, కైలాష్‌ను ఈడీ పిలిపించి ప్రశ్నించింది కూడా.

## రాజ్‌కోట్ మైదానాన్ని పరిశీలించిన సిబ్బంది

రాజ్‌కోట్: అక్టోబరు 22 నుంచి నవంబరు 7 మధ్య న్యూజిలాండ్ క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా ఆతిథ్య జట్టుతో కివీస్ 3 వన్డేలు, 2 టీ20లు ఆడనుంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్ ప్రతినిధులు రాజ్‌కోట్ మైదా నాన్ని పరిశీంచి సౌకర్యాల గురించి ఆరా తీశారు. బీసీసీఐ అధికారి మయాంక్ పరీక్‌తో కలిసి న్యూజిలాండ్ జట్టు మేనేజర్ మైక్ సాండిల్, జట్టు భద్రతాధికారి గ్యారీ కూపర్, హెన్రీ మూరే ఎస్‌సీఏ (సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్) మైదానాన్ని పరిశీలించారు.

# ఆసీస్ క్రికెటర్ల బస్సుపై దాడి

ఢాకా: ఆస్ట్రేలియా క్రికెటర్లు ప్రయాణిస్తున్న బస్సుపై ఓ దుండగుడు రాళ్లతో దాడికి దిగాడు. ఆటగాళ్లు మైదానం నుంచి హోటల్‌కి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం స్మిత్ సేన రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్-ఆస్ట్రేలియా మధ్య సోమవారం రెండో టెస్టు చిట్టగాంగ్‌లో ప్రారంభమైంది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 6 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. మ్యాచ్ ముగిసిన అనంతరం ఇరు జట్ల ఆటగాళ్లు హోటల్‌కి బయలుదేరారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి ఆసీస్ క్రికెటర్లు ప్రయాణిస్తున్న బస్సుపై రాళ్లు విసిరాడు. ఈ ఘటనలో బస్సు అద్దం పగిలింది. అప్రమత్తమైన సిబ్బంది ఆటగాళ్లకు భద్రత పెంచారు. ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని ఆసీస్ సెక్యూరిటీ మేనేజర్ సీన్ కరోల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై బంగ్లాదేశ్ అధికారులతో మాట్లాడామని, వారు భద్రతను కట్టుదిట్టం చేశారని ఆయన తెలిపారు.

ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న బంగ్లాదేశ్ అధికారులు ఆటగాళ్లకు భారీ సంఖ్యలో భద్రతను కల్పించారు. రెండో రోజు ఆట కోసం మంగళవారం ఉదయం భారీ భద్రత నడుమ ఆసీస్ ఆటగాళ్లు మైదానానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వచ్చే ఎన్నికల్లో తెదేపా జెండా ఎగురవేస్తాం

జగిత్యాల: నందమూరి తారకరామారావు స్ఫూర్తితోనే రాజకీయ ప్రవేశం చేశానని తెదేపా సిద్ధాంతాలు, ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు విధానాలే లక్ష్యంగా పార్టీ అభ్యున్నతికి పాటుపడుతున్నానని తెలంగాణ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. జగిత్యాలలో కార్యకర్తల సమక్షంలో 56వ పుట్టినరోజు వేడుకలను స్థానిక ఎల్‌జిగార్డెన్‌లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జిల్లాలో తెదేపా కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి వచ్చిన తనకు ఎన్టీఆర్ అవకాశం కల్పించారని ప్రజలు ఆశీర్వదించారని తెదేపా కార్యకర్తల అభిమానం ఎన్నటికీ మరిచిపోనని అన్నారు. 1983లో తెదేపా పట్టణ అధ్యక్ష పదవి కాంక్షించినా అవకాశం రాలేదని నిరంతరం శ్రమించడంతోపాటు ప్రజలు, నేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తే ఉన్నతావకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన హైదరాబాద్ అభివృద్ధి ఎన్టీఆర్ చొరవ వల్లే జరిగిందన్నారు. నీతి, ధర్మమే ప్రధానమని పార్టీ భావిస్తుందని ఇందుకుఅనుగుణంగా కార్యకర్తలు పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అంతకుముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు రమణకు గజమాల సమర్పించారు. కార్యకర్తల సమక్షంలో రమణ కేకు కత్తిరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు రమణకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హైదరాబాన్ నగర పార్టీ బాధ్యులు మేకల సారంగపాణి, మహంకాళి రాజన్న, భోగ వెంకటేశ్వర్లు, సాంబారి ప్రభాకర్, ప్రభాకర్‌రెడ్డి, అనుమల్ల జయశ్రీ, బాలె శంకర్, ఎం.ఏ.రహీం తదితరులు పాల్గొన్నారు.

## సచిన్‌ను అందుకున్న కోహ్లి



దుబాయ్: ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు అందుకున్న భారత బ్యాట్స్‌మన్‌గా సచిన్ పేరిటున్న రికార్డు (887)ను విరాట్ కోహ్లి సమం చేశాడు. శ్రీలంకతో సిరీస్‌లో రెండు సెంచరీలు సాధించిన కోహ్లి.. ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకున్నాడు. కోహ్లి ఖాతాలో ప్రస్తుతం 887 పాయింట్లున్నాయి. రెండో స్థానంలోని వార్నర్ (861) కంటే 25 పాయింట్ల ఆధిక్యంలో ఉన్నాడు. సచిన్ 1998లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించాడు. కోహ్లితో పాటు రోహిత్ (9), ధోని (10) కూడా టాప్-10 ర్యాంకుల్లో చోటు సంపాదించారు. టీ20 ర్యాంకింగ్స్‌లో కూడా అగ్రస్థానం కోహ్లిదే. శ్రీలంకతో వన్డే సిరీస్‌లో 15 వికెట్లు తీసిన బుమ్రా.. వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో 20 స్థానాలు ఎగబాకి నాలుగో స్థానానికి చేరుకున్నాడు.

# పెద్దపల్లి జిల్లాకు మహర్దశ



హైదరాబాద్: గోదావరినదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టుల నిర్మాణంతో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వ్యవసాయం అభివృద్ధి చెందిన తరహాలో, రామగుండం వద్ద త్వరలో రూ. 6,500 కోట్లతో నిర్మించనున్న పరిశ్రమతో పెద్దపల్లి జిల్లా వ్యవసాయం, పరిశ్రమల్లోనూ ముందంజలో నిల్వనుందని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాకు మహర్దశ రానుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పాటకుల అనిల్, వైస్ ఛైర్మన్‌గా కంది చొక్కారెడ్డి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రాజెక్టులు, రైలు, రహదారి మార్గాలు అనువుగా ఉన్నాయన్నారు. ఇంగ్లాండ్‌లోని మాంచెస్టర్ మాదిరిగా రామగుండం తయారు కానుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అసెంబ్లీ సమావేశాల్లో ఎండిపోయిన పంటలపై వాడివేడిగా చర్చ జరిగేదని ప్రస్తుతం 24 గంటల విద్యుత్తును అందించడంతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని చెప్పారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం వల్ల పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరందనుందని వివరించారు. రుణమాఫీ, విద్యుత్తు సరఫరా, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడం, 17 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణం, పంటకు ఎకరాకు రూ.4 వేలు వంటి పథకాలతో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు బహిరంగ చర్చకు సిద్ధం కావాలని ప్రతిపక్షాలనుద్దేశించి పేర్కొన్నారు. జూలపల్లి మండలానికి తన నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రసంగిస్తూ జూలపల్లి మార్కెట్‌లో కొనుగోలు లేదని, కొనుగోలు జరిగేలా పాలకవర్గం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు చూడాలన్నారు. మార్కెట్ ముందున్న ప్రభుత్వం స్థలం కేటాయించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## 79 ఏళ్ల ఆసీస్ రికార్డు బ్రేక్

చిట్టగాంగ్: ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లయన్ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నారు. బంగ్లాదేశ్ తో రెండో టెస్టులో భాగంగా తొలి రోజు ఆటలో ఐదు వికెట్లను తన ఖాతాలో వేసుకున్న లయన్.. రెండో రోజు ఆటలో మరో రెండు వికెట్లను సాధించారు. దాంతో లయన్ కు తొలి ఇన్నింగ్స్ లో ఏడు వికెట్లు లభించాయి. లయన్ దెబ్బకు విలవిల్లాడిన బంగ్లాదేశ్ తన మొదటి ఇన్నింగ్స్ లో 305 పరుగులకు ఆలౌటైంది. ఇదిలా ఉంచితే, తొలి రోజ్ ఆటలో పేస్ బౌలర్ తో కలిసి లయన్ బౌలింగ్ ను ఆరంభించడంతో 79 ఏళ్ల ఆసీస్ రికార్డు ఒకటి బద్దలైంది. ఇలా ఒక పేస్ బౌలర్ తో కలిసి స్పిన్నర్ బౌలింగ్ ను మొదటి రోజు ఉదయమే పంచుకోవడం ఆసీస్ క్రికెట్ చరిత్రలో 1938 తరువాత ఇదే తొలిసారి. తద్వారా ఆసీస్ మాజీ స్పిన్నర్ బిల్ ఓ రెల్లీ రికార్డును లయన్ బ్రేక్ చేశారు.


బంగ్లాదేశ్ తో టెస్టులో తొలి ఓవర్ ను పేసర్ ప్యాట్ కమిన్స్ వేయగా, రెండో ఓవర్ ను లయన్ వేశారు.

ఇలా తొలి రోజు ఉదయం పేసర్ తో కలిసి బౌలింగ్ ను పంచుకున్న లయన్ చెలరేగిపోయారు.

తొలి బంగ్లాదేశ్ నాలుగు వికెట్లను తీసి తన స్పిన్ మ్యాజిక్ ను ప్రదర్శించారు. నిన్నటి ఆటలో ఓవరాల్ గా ఐదు వికెట్లను సాధించిన లయన్.. మొదటి నాలుగు వికెట్లను ఎల్బీడబ్ల్యూ రూపంలో సాధించడం ఇక్కడ మరో విశేషం.




# సనాతన ధర్మాలను చాటే వేదాలను పరిరక్షించుకోవాలి



కీసర: భారతీయ సనాతన ధర్మాలను చాటి చెప్పే వేదాల్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన సమాజంపై ఉందని, సమస్త ధర్మాలకు వేదాలు మూలమని రాష్ట్రపతి సన్మాన గ్రహీత, అద్వైత వేదరక్షామణి డాక్టర్ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య సలక్షణ ఘనపాఠీ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కీసరగుట్టలోని తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవెంకటేశ్వర వేద సంస్కృత పాఠశాల 20వ స్నాతకోత్సవం, 36వ వార్షికోత్సవ వేడుక కనుల పండువగా జరిగింది. పాఠశాల ప్రధానాచార్యులు ద్వైత మల్లిఖార్జున అవధాని పాఠశాల నివేదికను సమర్పించారు. అనంతరం వార్షికోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విష్ణుభట్ల మాట్లాడుతూ.. విద్యార్థులకు వేద విద్యను అధ్యయనంతో పాటు అర్థజ్ఞానం అవసరమన్నారు. విద్యార్థులను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. తితిదే సహాయ కార్యనిర్వహణాధికారి చక్రవర్తి గోవిందరాజన్ మాట్లాడుతూ... వేదాలను సజీవం, విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంతో తిరుమల తిరుపతి దేవస్థానం పాఠశాలలను నెలకొల్పిందన్నారు. వేద విద్యను నేర్చుకున్నవారు భవిష్యత్తరాలకు వేద ఉపనిషత్తులను అందించాలన్నారు. అనంతరం కృష్ణ యజుర్వేదం, శైవాగమనం, ఆపస్తంబ స్మార్తంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. తితిదే వారిచే రూ.5.94 లక్షలు, పది గ్రాముల శ్రీవారి రజత పతకం ప్రతి స్నాత విద్యార్థికి అందజేశారు. వైదిక విద్యా సంస్కృతులను పెంపొందించాలనే ఆశయంతో వేద పాఠశాల దీక్షాంత పరీక్షల్లో వేద విభాగంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గండికోట సత్యనారాయణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సువర్ణ పతకం, ఆగమ, స్మార్త విభాగంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రజతపతకాలు అందజేశారు. శాస్త్ర రత్నాకర డా.సముద్రాల వెంకటరంగరామానుజాచార్యులు, వెంకటరామన్ ఘనపాఠీ, వేద పండితులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com